విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక



టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 25-05-2025 సంపుటి : 11 | సంచిక : 122 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## దేశంలో మరోసారి పంజా విసురుతున్న కరోనా..

### ఆసుపత్రులను అప్రమత్తం చేసిన ఆరోగ్య శాఖ అధికారులు



న్యూఢిల్లీ: కరోనా మహమ్మారి మరోసారి పంజా విసురుతున్నది. ఇటీవలే ప్రపంచ వ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి. భారత్‌లోనూ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 270కిపైగా యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయా రాష్ట్రాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. తగినన్ని బెడ్లు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్ట్ కిట్లు, వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించాయి.దేశ రాజధాని ఢిల్లీలో మూడేళ్ల తర్వాత తొలిసారి ఈ నెలలో 23 కరోనా కొత్త కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. తాజా వేరియెంట్ సాధారణ ఇన్ఫ్లు ఎంజా లాంటిది మాత్రమే అని ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి పంకజ్ సింగ్ అన్నారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు ఢిల్లీ ? ఎన్సీఆర్ నగరాలైన నోయిడా, ఘజియాబాద్‌లోనూ కరోనా వైరస్ కేసులు నమోదయ్యాయి. నోయిడాలో ఇవాళ తొలి కరోనా కేసు నమోదైంది. 55 ఏళ్ల వ్యక్తికి పాజిటివ్ తేలింది. అటు ఘజియాబాద్‌లోనూ నాలుగు కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి.దేశంలోనే అత్యధికంగా కేరళ రాష్ట్రంలో కొవిడ్ కేసుల పెరుగుదల ఎక్కువగా ఉంది. దీంతో ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ అన్ని జిల్లాల అధికారులను అప్రమత్తం చేశారు. అంతేకాదు రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో మాస్క్‌లను తప్పనిసరి చేశారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, దగ్గు, జలుబు వంటి లక్షణాలు ఉంటే ముఖానికి మాస్క్ ధరించాలన్నారు. రద్దీ ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు.మరోవైపు కర్ణాటకలో కూడా కొవిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయి. రాష్ట్రంలో 35 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. పాజిటివ్ తేలిన వారిలో తొమ్మిది నెలల శిశువు కూడా ఉంది. మహారాష్ట్ర ముంబైలోనూ 95 పాజిటివ్ కేసులు వెలుగుచూశాయి.

# డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఆదర్శంగా ఏపీ

ఢిల్లీ: స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా ఉన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పీ 4 ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు బలంగా సంకల్పించామని తెలిపారు. వికసిత్ భారత్ 2047 సాకారంలో ఏపీ ముందుందని పేర్కొన్నారు. ఇవాళ(శనివారం) ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వృద్ధిరేటు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, రెండో, మూడో శ్రేణి నగరాల అభివృద్ధి వంటి వివిధ అంశాలపై చర్చించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ బ్లూ ప్రింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు.భారతదేశం ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో 10వ స్థానం నుంచి 4వ స్థానానికి చేరుకుందని, త్వరలోనే 3వ స్థానానికి వెళు ‗ందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ ఇండియా, జీఎస్టీ, స్టార్టప్ ఇండియా, పీఎం గతిశక్తి, జల జీవన్ మిషన్ వంటి జాతీయ సంస్కరణలు అభివృద్ధికి దోహదం చేశాయని వివరించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ప్రతి కుటుంబానికి అందుతున్న లబ్ధిని ఏపీ ప్రభుత్వం డిజిటల్‌గా ట్రాక్ చేస్తోందని తెలిపారు. వన్ ఫ్యామిలీ? వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపునకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త వచ్చేలా పాలసీలు తీసుకువచ్చామని, 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్‌పార్క్‌ను ప్రవేశపెడుతున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.ఏపీలో టెక్నాలజీ అభివృద్ధి చేపడుతున్న కార్యక్రమాలను కూడా సీఎం చంద్రబాబు సమావేశంలో లేవనెత్తారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, అమరావతి రాజధానిలో క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలో బయోమెడికల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ద్వారా టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి ఏపీ మార్గం వేస్తోందని అన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విశాఖపట్నాన్ని అభివృద్ధి చేస్తున్నామని, విశాఖపట్నం మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్స్‌లో గూగుల్ ఏఐ టెక్నాలజీ వినియోగిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రతి



కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ క్రియేట్ చేస్తున్నామని వివరించారు. టాటా ఇన్నోవేషన్ హబ్, ఏఐ ఆధారిత పాలన ద్వారా రాష్ట్రం స్టార్టప్‌లకు, ఉద్యోగ సృష్టికి మార్గదర్శకంగా మారిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.సర్క్యులర్ ఎకానమీ, అభివృద్ధి వికేంద్రీకరణ, మిషన్ కర్మయోగి వంటి కార్యక్రమాల ద్వారా సమగ్రాభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ సాధిస్తోందని తెలిపారు.ఏపీ అభివృద్ధికి ఉపకరించే మూడు కీలక అంశాలను గురించి సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో ప్రస్తావించారు. పెట్టుబడులు, తయారీ, ఎగుమతులు, ఉద్యోగ సృష్టి వంటి అంశాలపై దృష్టి సారించి, పీపీపీ ప్రాజెక్టులకు కేంద్రం వయోబిలిటీ గ్యాఫ్ ఫండింగ్‌కు మద్దతుగా ఉండటం ద్వారా జీడీపీ వృద్ధికి దోహదపడుతుందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలు జనాభా లేమి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయని, తద్వారా అభివృద్ధిపై ప్రభావం పడే అవకాశం ఉందని చెప్పారు. కానీ భారతదేశానికి ఉన్న జనాభా కలిసి వచ్చే అంశమని అన్నారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ ద్వారా దేశంలో వృద్ధుల శాతాన్ని తగ్గించుకునే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఉద్దేశంతోనే స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు, మాతృత్వ సెలవులు పెంపునకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. అదే విధంగా కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, డ్రోన్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు వినియోగంతో పాలనలో వేగం పెంచడమే కాకుండా, పౌర సేవలను విరివిగా అందించవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో జాతీయ అభివృద్ధికి దోహదపడేలా ఆదర్శంగా నిలుస్తుందని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు పూర్తి చేసుకునే నాటికి దేశ లక్ష్యాలకు అనుగుణంగా...మార్గదర్శకత్వం వహించేలా ఏపీ ముందుండి నడవడానికి సిద్ధంగా ఉందని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన అమాయకులకు ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులు అర్పించారు. సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని కొనియాడారు. యుద్ధ వాతావరణం నెలకొన్న సంక్షోభ సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధైర్యంగా నాయకత్వం వహించారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ బ్లూ ప్రింట్ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు.

# గత ప్రభుత్వం ఛీత్కారాలను మర్చిపోయారా.. డిప్యూటీ సీఎం పవన్ పేషీ..

అమరావతి, మే 24: తెలుగు చిత్ర పరిశ్రమపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం సంచలన ప్రకటన విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా.. తెలుగు సినిమా సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారా అని పవన్ పేషీ ప్రశ్నించింది. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఛీత్కరించిన తీరును గుర్తు చేసింది. ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని స్పష్టం చేసింది. ' కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుంది. ఏపీలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని.. ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే.. తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదు.కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలసి రావాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు. తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటులను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఛీత్కరించి.. ఇక్కట్ల పాలు చేసిందో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆరిస్ట్సు అసోసియేషన్ లాంటి సంఘాలు మరిచిపోయినట్లున్నాయి.రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదు. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులుపెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే



కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు.అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బందిపడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. తెలుగు సినిమా రంగంవారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధర పెంచమని కోరడం ఎందుకు.. అందరూ కలసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ గారు సూచించారు

## వల్లభనేని వంశీకి సరైన వైద్యం అందించాలి

విజయవాడ: మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌ని వైసీపీ ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, మాజీ మంత్రి పేర్ని నాని విజయవాడలోని ప్రభుత్వాస్పత్రిలో ఇవాళ(శనివారం) పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. వంశీ ఆరోగ్య పరిస్థితిపై కూటమి ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేదని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వంశీని విచారణ పేరుతో ఆస్పత్రి నుంచి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం సరికాదని చెప్పారు మాజీ మంత్రి పేర్ని నాని.విజయవాడ ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వంశీకి వైద్యులు టెస్టులు రాయనీయకుండా ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ నిబంధనలను తుంగలో తొక్కి.. దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. మాట్లాడలేని, నడవలేని స్థితిలో తాను ఉన్నానని వంశీ చెబితే ఓఆర్ఎస్ తాగమని చెబుతారా అని ప్రశ్నించారు. వంశీకి చాలా నీరసంగా ఉందని చెప్పారు మాజీ మంత్రి పేర్ని నాని.ప్రభుత్వాస్పత్రిలో కనీస సదుపాయాలు అందుబాటులో లేకుండా చేశారని మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు చేశారు. అచ్చెన్నాయుడును గతంలో అరెస్టు చేసిన సమయంలో తనకు పైల్స్ అంటూ డ్రామాలు ఆడారని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో అచ్చెన్నాయుడు చేరి ప్రాణాలు కాపాడుకున్నారని తెలిపారు. ఊపిరితిత్తుల్లో వంశీకి ఇబ్బందులు ఉన్నాయని.. అయినా ఎందుకు చికిత్స అందించడం లేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న ఉద్యోగులందరినీ చట్టం ముందు నిలబెడతామని చెప్పుకొచ్చారు.

# మీ రాష్ట్రంలో కనీసం ఒక వరల్డ్ క్లాస్ టూరిస్ట్ ప్లేస్ డెవలప్ చేయండి: ప్రధాని మోదీ




న్యూఢిల్లీ: మీమీ రాష్ట్రాల్లో కనీసం ఒక్కో వరల్డ్ క్లాస్ టూరిస్ట్ ప్లేస్ ఏర్పాటు చేయండని దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రధాని మోదీ సూచించారు. సదరు పర్యాటక కేంద్రాన్ని ప్రపంచ ప్రమాణాల ప్రకారం అభివృద్ధి చేయాలని మోదీ అన్నారు. మనం కలిసి పనిచేస్తే ఏదీ అసాధ్యం కాదన్న ప్రధాని మోదీ.. కేంద్ర రాష్ట్రాలు కలిసి చేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదని నొక్కి చెప్పారు. ఇవాళ (శనివారం) ఢిల్లీలో నిర్వహించిన నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.'వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్ఏ2047' అనే అంశంపై నేడు (మే 24)న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 10వ నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు."మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియా లాగా కలిసి పనిచేస్తే, ఏ లక్ష్యం అసాధ్యం కాదు" అని నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశానికి అధ్యక్షత వహించిన మోదీ అన్నారు.'వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్ఏ2047' అనే థీమ్‌తో ఈ పాలక మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో, 'వికసిత్ భారత్'(అభివృద్ధి చెందిన భారతదేశం)ప్రతి భారతీయ పౌరుడి లక్ష్యమని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. "ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు, భారతదేశం వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష" అని మోదీ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ ప్రమాణాల ప్రకారం తమ రాష్ట్రంలో కనీసం ఒక టూరిజం డెస్టినేషన్ (పర్యాటక గమ్యస్థానానం) అభివృద్ధి చేయాలని మోదీ అన్నారు. "రాష్ట్రాలు ప్రపంచ ప్రమాణాలకు సమానంగా, అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక గమ్యస్థానాన్ని అభివృద్ధి చేయాలి. ఒక రాష్ట్రం ఒక ప్రపంచ గమ్యస్థానం కావాలి. ఇది పొరుగున ఉన్న నగరాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయడానికి కూడా దారితీస్తుంది" అని మోదీ అన్నారు.'దిల్ సే రిష్ట బనాయా' అని చెప్పిన ప్రధాని.. ఈశాన్య భారతం ఇప్పుడు భారతదేశ వృద్ధిలో ముందంజలో ఉందన్నారు. మహిళలను శ్రామిక శక్తిలో మరింతగా చేర్చాలని కూడా ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. "వారు శ్రామిక శక్తిలో గౌరవంగా కలిసిపోయేలా మనం చట్టాలు, విధానాలను రూపొందించాలి" అని ఆయన అన్నారు."అమలు చేయబడిన విధానాలు సామాన్య పౌరుల జీవితాల్లో మార్పును తీసుకువచ్చే విధంగా మనం పని చేయాలి. ప్రజలు మార్పును గ్రహించినప్పుడు మాత్రమే, అది మార్పును బలోపేతం చేస్తుంది. మార్పును ఒక ఉద్యమంగా మారుస్తుంది.

## నైరుతి రుతుపవనాల ఎంట్రీ.. ఇక వానలే వానలు

అమరావతి, మే 24: నైరుతి రుతుపవనాలకు సంబంధించి ఐఎండీ గుడ్‌న్యూస్ చెప్పింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారంలో కేరళలోకి ప్రవేశిస్తాయి. కానీ జూన్‌లో రావాల్సిన రుతుపవనాలు ముందుగానే కేరళలో ప్రవేశించినట్లు ప్రకటించింది వాతావరణ శాఖ. ఐఎండీ ప్రకారం



నైరుతి రుతుపవనాలు కేరళలో ప్రవేశించినట్లు వెల్లడించింది. సాధారణ తేదీ కంటే ఎనిమిది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయని పేర్కొంది. ముందుగానే కేరళలో ప్రవేశించాయి.గతంలో 2009వ సంవత్సరం మే 23న ఇలానే ముందుగానే ప్రవేశించినట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఈ ఏడాది ముందుగానే వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక ఎనిమిది రోజుల ముందుగా నైరుతి రుతుపవనాలు వచ్చేసిన తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో రెండు మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. జూన్ రెండో వారంలో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతవారణ శాఖ పేర్కొంది

# సంపాదకీయం

ఆదివారం 25-05-2025

## కరోనా కలకలం...

కరోనా కొత్త వేరియంట్ నిజంగానే అంత భయానకమా..? మళ్లీ క్వారెంటైన్ కష్టాలు తప్పవా..? పరిస్థితి లాక్‌డౌన్‌కు దారితీస్తుందా? అనే భయాల కంటే ముందుగా గుర్తొచ్చేది కొవిడ్ బూస్టర్ వ్యాక్సిన్. కానీ.. బూస్టర్ వెయ్యించుకోవాలా వద్దా అనేది కూడా ఇప్పుడు ప్రపంచ సమస్యగా మారింది. ఔను.. కోవిడ్ వ్యాక్సినేషన్‌తో గుండెపోటు వచ్చే ఛాన్సుందట.ఐదేళ్ల కిందట ప్రపంచాన్ని కుదిపేసిన పీడకల కొవిడ్-19.. నేను బతికే ఉన్నా అంటూ అడపాదడపా హెచ్చరిస్తూనే ఉంది. వారం రోజులుగా ఆసియన్ కంట్రీస్‌లో టెర్రర్ పుట్టిస్తోంది. మనదాకా రాలేదుగా అనుకుంటుండగానే భారత్‌లో పాజిటివ్ కేసుల సంఖ్య అమాంతం పెరుగుతూ.. కొవిడ్ భయాన్ని మళ్లీ పరిచయం చేస్తోంది.రెండు తెలుగు రాష్ట్రాల్లోమళ్లీ కరోనా కేసులు కలకలం రేపుతున్నా యి. మొన్నటికిమొన్న ఏపీలోని విశాఖపట్నంలో కరోనా కేసు బయటపడింది. తాజాగా తెలంగాణలో హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన ఓ వైద్యుడికి కొవిడ్ పాజిటివ్ వచ్చిందనే విషయం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో కొవిడ్ అంశం మరోసారి చర్చనీయాంశమైంది. ఈ దశాబ్దం ఆరంభంలో వచ్చిన కొవిడ్ మహమ్మారి యావత్ దేశాన్ని గడగడలాడించింది.భారతప్రభుత్వం రెండుసార్లు దేశమంతా లాక్‌డౌన్ ప్రకటించాల్సి వచ్చింది. జనజీవనం అస్తవ్యస్తమైంది. చైనాలోకి వూహాన్ నగరంలో పుట్టిన ఈ వైరస్ ప్రపంచ దేశాలన్నింటినీ చుట్టివచ్చింది. లక్షల్లో కరోనా కేసులు నమోదు కావడం, వేలాల్లో మరణాలు సంభవించడం చరిత్రలో ఓ భయానక అనుభవం. ఇక మహమ్మారి వెళ్లిపోయిందనుకున్న నాలుగేళ్ల తర్వాత మళ్లీ కొవిడ్ కేసులు నమోదు కావడం చర్చనీయాంశమైందికొన్నిరోజుల నుంచి హాంకాంగ్, సింగపూర్ దేశాల్లోని పలు నగరాల్లో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. వారంతా రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నవారు, నాడు కరోనా టీకా తీసుకోనివారు, వయోవృద్ధులేనని తెలిసింది. గతంలో వెలుగు చూసిన వేరియంట్లు కాకుం డా, మళ్లీ కొత్త వేరియంట్లు ప్రబలుతండవచ్చనే అభిప్రాయం వైద్యనిపుణుల నుంచి వ్యక్తమవుతున్నది.గత వారం సింగపూర్‌లో ఏకంగా 14,200 కరోనా కేసులు నమోదు అయ్యాయ ని, వీటి సంఖ్య ఇంకా పెరుగుతూ వస్తుందని అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలను ప్రచురిస్తున్నాయి. అక్కడ రోజుకు సగటున 133 కేసులు నమోదవుతున్నాయనేది వార్తల సారాంశం. అలాగే హాంకాం గ్‌లోనూ కరోనా కేసులు కలకలం రేపుతున్నాయి. గత వారంలో 1,402 కేసులు నమోదయ్యాయని, అంతకు ముందు వారంతో పోలిస్తే.. ఆ సంఖ్య 13.66 శాతం పెరిగిందని సమాచారం.81 మంది ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉందని తెలిసింది. మరణాలు కూడా పదుల సంఖ్యలో సంభవించాయని తెలియవచ్చింది. కొవిడ్ బాధితులకు వచ్చిన రుగ్మతలను బట్టి నేడు విస్తరిస్తున్న కరోనా జేఎన్-1 వేరియంట్‌కు చెందిందని వినవస్తున్నది. మే మూడ వ వారంలో భారత్‌లోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్ వంటి నగరాల్లో కరోనా కేసులు నమోదు కావడం ఆందోళన రేపుతున్నది.ముంబైలో 95 కేసులు, అహ్మదాబాద్‌లో ఏడు కేసులు నమోదయ్యాయని గణాంకాలు చెప్తున్నాయి. రాష్ట్రాల పరంగా చూస్తే తమిళనా డు లో 34 కేసులు, కేరళలో 69 కేసులు, మహారాష్ట్రలో 44, కర్ణాటకలో 16 కేసులు, గుజరాత్‌లో 8, ఢిల్లీలో 3 కేసులు బయటపడ్డాయి. మొత్తంగా దేశవ్యాప్తంగా 257 కొత్త కొవిడ్- కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యనిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.భారత్‌లో కొవిడ్ ప్రభావం చాలా తక్కువగా ఉందని, ప్రజలెవరూ భయపడాల్సిన పని లేదని విజ్ఞప్తి చేస్తున్నా రు. కాకపోతే శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడే వృద్ధులు కాస్త అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వారు తరుచూ చేతులను శుభ్రం చేసుకోవాలని, బయటకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించడం ఉత్తమమని చెప్తున్నారు. ఈ ఏడాది జనవరిలో మహారాష్ట్ర కోవిడ్ సంబంధిత సమస్యలతో ఇద్దరు మరణించారు. వీళ్లకు మిగతా అనారోగ్య సమస్యలు కూడా ఉండడంతో అప్పట్లో తేలిగ్గా తీసుకున్నాయి ప్రభుత్వాలు. ఇప్పుడు కూడా మిగతా ఆసియా దేశాలతో పోలిస్తే భారత్‌లో ఆందోళన పడాల్సిన పనే లేదు. ఎందుకంటే.. ఒక్క హాంకాంగ్‌లోనే 30మందికి పైగా చనిపోయారు. థాయ్‌లాండ్‌లో ఏప్రిల్ నుంచే కొవిడ్ టెర్రర్ ఉంది. ఒక్క బ్యాంకాక్‌లోనే ఆరువేల కేసులు నమోదయ్యాయి. మన దేశపు జనాభాతో పోలిస్తే ప్రస్తుతమున్న కేసుల సంఖ్య చాలా తక్కువ. అంతమాత్రాన కరోనా ఉనికి లేదని ఊపిరి పీల్చుకోడానికి లేదు. ఎందుకంటే.. టెస్టుల సంఖ్యను బట్టే కేసుల సంఖ్య ఆధారపడి ఉంటుంది. కొవిడ్ సంకేతాలు కనిపించగానే టెస్టుల కోసం క్యూ కట్టే పరిస్థితి ఇంకా మన దేశంలో లేదు.ఇప్పుడు సర్క్యులేషన్‌లో ఉన్న వైరస్.. ఒమిక్రాన్ ఫ్యామిలీలోని జేఎన్1 అనే వేరియంట్ నుంచి వచ్చిన సబ్‌వేరియంట్. ఒరిజినల్ వైరస్‌తో పోలిస్తే, దీని తీవ్రత చాలాచాలా తక్కువ. థర్డ్ వేవ్‌లో వచ్చిన ఒమిక్రాన్ వేరియంటే అప్పట్లో పెద్దగా ప్రభావం చూపలేదు. తాజా వేరియంట్‌తో పెద్దగా భయపడాల్సిన అవసరం లేనట్టే..! 100 మందికి వైరస్ సోకితే ఐదుగురు కూడా ఆస్పత్రిలో చేరే అవసరం రాదు. కానీ.. కొవిడ్ ఉనికి తీవ్రతను బట్టి దేశాలన్నీ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నదీ ప్రపంచ ఆరోగ్య సంస్థ గైడ్‌లైన్. అందుబాటులో ఉన్నంత మాత్రాన బూస్టర్ వ్యాక్సిన్ వేసుకోవచ్చా..? అనేది కొత్తగా పుట్టిన భయం.ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఈఅం.. కొవిడ్ వ్యాక్సిన్ రెగ్యులేషన్స్‌ని మార్చేసింది. 65 ఏళ్లు పైబడినవాళ్లు మాత్రమే బూస్టర్ షాట్స్ తీసుకోడానికి అర్హులని తేల్చింది. ఇంతకంటే భయపెట్టే విషయం ఏంటంటే.. వ్యాక్సినేషన్ తర్వాత గుండెసంబంధిత వ్యాధులు రావొచ్చని హెచ్చరిస్తోంది

# ఆ దేవుడు చుట్టూ దెయ్యాలు ఎవరు..

హైదరాబాద్, మే 24, అమెరికాలో కొడుకు గ్రాడ్యుయేషన్ డేకు కవిత వెళ్లిపోయింది. అక్కడ కొడుకు తో కలిసి ఫోటోలు దిగింది. సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కానీ యాదృచ్ఛికంగా గులాబీ క్యాంపు నుంచి ఎటువంటి ప్రశంసలు కవిత పోస్టుకు దక్కలేదు. ఇక కవిత రాసిన లెటర్స్ బయటకు రిలీజ్ కావడంతో ఒక్కసారిగా కలకలం నెలకొంది. ఈ లెటర్స్ పై గులాబీ పార్టీ మౌత్ పీస్ నమస్తే తెలంగాణ..ఏదో గాయి గత్తర చేయబోయింది గాని.. ఇప్పుడు కవితనే నేనే ఆ లెటర్స్ రాశానని ఒప్పుకుంది. మరి ఈ లెక్కన ఆ పార్టీ మౌత్ పీస్ తలకాయ ఎక్కడ పెట్టుకుంటుందో చూడాలి.. అన్నట్టు శంషాబాద్ విమానాశ్రయంలో దిగి దిగగానే కవితను విలేకరులు చుట్టుముట్టారు. వాళ్లు ఏం అడుగుతారో కవితకు తెలుసు. పైగా తన మనసులో ఎలాంటి భావం ఉందో కూడా ఆమెకు తెలుసు. అందుకనే నేరుగా చెప్పేసింది..” ఆ లెటర్స్ రాసింది నేనే. కానీ అది ఇంటర్నల్ మేటర్. అలాంటి లెటర్స్ లీక్ చేసింది ఎవరో మీరే ఇమాజిన్ చేసుకోండి. కెసిఆర్ దేవుడు లాంటి వ్యక్తి. కానీ ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి. కెసిఆర్ లీడర్ షిప్ లోనే పనిచేస్తాను. నాకు వేరే వ్యాపకాలు లేవు. పార్టీలో ఇంటర్నల్ ఇష్యూస్ గురించి ఇలాంటి లెటర్స్ రాయడం మాకు కామనే. కానీ ఈసారి మాత్రమే బయటికి ఎక్స్పోజ్ అయింది. కానీ ఈ లెటర్స్ ని చూసి కాంగ్రెస్, బిజెపి నాయకుకు ఎగిరి ఎగిరి పడుతున్నారు. కోతికి కొబ్బరి హాయ్ దొరికినట్టుగా వారు సంబర పడాల్సిన అవసరం లేదు “ ఇవీ విలేకరులతో కవిత మాట్లాడిన మాటలు క్లుప్తంగా..వాస్తవానికి నిన్నటి నుంచి కవిత లెటర్స్ మీద విపరీతమైన చర్చ జరుగుతూనే ఉంది.. కేసీఆర్ క్యాంపు నుంచి ఒక్క ఖండన కూడా రాలేదు. కవిత వర్గాల నుంచి కూడా ఎటువంటి కూడా రాలేదు. దాసోజు శ్రవణ్ లాంటి కొంతమంది నాయకులు స్పందించినప్పటికీ.. అధికారికంగా గులాబీ పార్టీ నుంచి ఎటువంటి ఖండనలు లేవు. అయితే కవిత పై కెసిఆర్ కు కోపం ఉందని, కేటీఆర్ కూడా అలానే ఉన్నాడని.. శంషాబాద్ లో శుక్రవారం చోటుచేసుకున్న పరిస్థితులు చెబుతున్నాయి. కవిత అమెరికా నుంచి వచ్చిన తర్వాత శంషాబాద్ ప్రాంతానికి గులాబీ పార్టీ నాయకులు రాలేదు. అక్కడ గులాబీ పార్టీ జెండాలు కనిపించలేదు. కేటీఆర్, ఇతర నాయకుల ప్రస్తావన కనిపించలేదు. కేవలం జాగృతి నాయకులు, లీడర్లు మాత్రమే అక్కడ కనిపించారు. టీం కవిత అనే పేరుతో కొన్ని ప్లకార్డులు కనిపించాయి. మొత్తంగా చూస్తే పార్టీ పరంగా ఆమెకు దూరంగా ఉండాలని కెసిఆర్ క్యాంప్ నుంచి ఆదేశాలు వచ్చాయని అనుకోవాలా?కెసిఆర్ దేవుడైతే ఆయన చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరు? కవిత ఎవరిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారు? కెసిఆర్ కోటరీలోకి వెళ్లే ధైర్యం కేటీఆర్, హరీష్ రావుకు మాత్రమే ఉంటుంది. మహా అయితే సంతోష్ రావు కొంత పరిధిలోకి వెళ్ళగలడు. అలాంటప్పుడు కెసిఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరు? హరీష్ రావు తో కవితకు విభేదాలు లేవు. అంటే ఒక రకంగా కవిత పొలిటికల్ గ్రోతింగ్ కు కేటీఆర్ అడ్డుపడుతున్నాడా? అందువల్లే ఆమె రాసిన లెటర్ బయటకు వచ్చిందా? అంటే సోదరుడితో ఉన్న ఆగాధం కాస్త పెరుగుతున్నట్టే భావించాలా? కానీ కవిత వ్యాఖ్యలతో

ఒక స్పష్టత వచ్చినట్టు భావిస్తున్నారు రాజకీయ విశ్లేషకులు.ఒకవేళ ఇది గనుక కేసీఆర్ కుటుంబం ఆడుతున్న నాటకం అయితే.. దానికి కాలమే సమాధానం చెబుతుంది. మొత్తానికి కవిత వేస్తున్న అడుగులు.. ఆమె చేస్తున్న వ్యాఖ్యలు.. ఆలోచనలు జనానికి ఒక క్లారిటీ ఇస్తున్నాయి. ఇప్పటికే ఆమె సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని తండ్రికి ఒక రకమైన హెచ్చరిక పంపింది. ఇప్పుడేమో దయ్యాల ప్రస్తావని తీసుకొచ్చింది. మొత్తంగా కెసిఆర్ అనే వ్యక్తి నీడ నుంచి దూరంగా జరిగి.. సొంతంగా తన రాజకీయ కార్యశాలను నిర్మించుకోబోతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది..

# కమలంపై గులాబీ ప్రేమ

హైదరాబాద్, మే 24, పార్లమెంట్ ఎన్నికల్లో, అంతకు ముందు జరిగిన శాసనసభ ఎన్నికల్లో దారుణమైన పరాభవాన్ని ఎదుర్కొన్న నేపథ్యంలో.. ప్రజలలో కోల్పోయిన పట్టును సాధించడానికి భారత రాష్ట్ర సమితి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే నిరసనలు.. ఆందోళనలు.. ధర్నాలు వంటివి నిర్వహిస్తోంది. ఇక సోషల్ మీడియాలో అయితే చెప్పాల్సిన పనిలేదు. కేవలం భారత రాష్ట్ర సమితి కోసమే వందల కొద్ది యూట్యూబ్ చానల్స్..వెబ్ సైట్ లు, ట్విట్టర్ హ్యాండిల్స్ పనిచేస్తున్నాయి. ఇవి కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా ఇరుకున పెడుతున్నాయి కూడా. వీటికి గట్టిగా కౌంటర్ ఇవ్వడంలో అధికార కాంగ్రెస్ పార్టీ విఫలమౌతూనే ఉంది. అయితే భస్మాసురా హస్తంలాగా.. ప్రజల్లో వస్తున్న మైలేజ్ ను మరింత పెంచుకోవాల్సింది పోయి భారత రాష్ట్ర సమితి స్వీయ తప్పులు చేస్తోంది. అవి పార్టీ లైన్ ను ప్రజల్లోకి నెగిటివ్ గా తీసుకెళు తున్నాయి.భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసినట్టుగా ఒక లేఖ గురువారం నుంచి తెలుగు మీడియాలో విపరీతంగా స్ప్రెడ్ అవుతుంది. అందులో కెసిఆర్ ను ఉద్దేశించి ఆయన కుమార్తె సంధించిన ప్రశ్నలను తెలుగు మీడియా ప్రముఖంగా ప్రస్తావిస్తోంది. గులాబీ మీడియా ఈ లేఖల విషయాన్ని పక్కన పెట్టినప్పటికీ.. గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియా విభాగం కూడా దీనిని పూర్తిగా విస్మరించినప్పటికీ.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ రాసినట్టుగా ఉన్న ఈ లేఖలో అనేక ప్రశ్నలు సరికొత్త చర్చకు దారి తీస్తున్నాయి. గులాబీ సుప్రీంకు ఆయన కుమార్తె సంధించిన ప్రశ్నలలో ప్రముఖమైనది.. ఇటీవలి 25




సంవత్సరాల వేడుకలో బిజెపిపై కెసిఆర్ నోరు మెదపకపోవడం.. ఇప్పుడు మాత్రమే కాదు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ ఇప్పటివరకు కేంద్రంలోని బిజెపిపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. ముఖ్యంగా ఢిల్లీ మద్యం విధానం కేసులో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ అరెస్టు అయిన నాటి నుంచి బిజెపి నేతలను గులాబీ నాయకులు పెద్దగా టార్గెట్ చేసిన దాఖలాలు కనిపించడం లేదు. సోషల్ మీడియాలో కేటీఆర్ ప్రశ్నించడం తప్ప.. పైగా ఆయన ఇటీవల కేంద్ర మంత్రులను కలిశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలోనే కేటీఆర్ కలిసినట్టు ప్రచారం జరిగినప్పటికీ అసలు విషయం వేరే ఉందని జనాలకు అర్థమైంది. ఎప్పుడైతే కేటీఆర్ కేంద్ర మంత్రులను కలిసి వచ్చారో.. ఆ తర్వాతే పరిణామాలు వేగంగా మారిపోయాయి. కవితకు బెయిల్ మంజూరు అయింది. దీంతో ఆమె తీహారు జైలు నుంచి విడుదలైంది.జైలు నుంచి విడుదలైన తర్వాత కవిత తన రాజకీయ ప్రస్థానాన్ని మళ్ళీ మొదలుపెట్టారు. తెలంగాణ జాగృతిని బలోపేతం తీసుకోవడంపై దృష్టి సారించారు. అయితే ఇదే సమయంలో ఆమె సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని అనడం సంచలనం సృష్టించింది. ఒకరకంగా ఇది కెసిఆర్ పరిపాలనను ప్రశ్నించినట్టే. సాధారణంగానే ప్రశ్నను కెసిఆర్ తట్టుకోలేరు. అలాంటిది సొంత బిడ్డ ఇలా ప్రశ్నిస్తే ఆయన మాత్రం ఎలా ఊరుకుంటారు.. అందువల్లే ఆమెను దూరం పెట్టారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు బిజెపి పై ఎందుకు 25 ఏళ్ల వేడుక సభలో మాట్లాడలేదని కవిత నేరుగా ప్రశ్నించారు.. అంటే ఈ ప్రశ్న ద్వారా బిజెపితో కేసీఆర్ ములాఖాత్ అయ్యారా? అనే సంకేతాలను కవిత జనాలకు ఇచ్చినట్టు అయిందని ప్రచారం జరుగుతున్నది. అంతేకాదు బిజెపితో కలిసిపోతారనే ప్రచారాన్ని ఎందుకు ఖండించలేదని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ గులాబీ సుప్రీం ను ప్రశ్నించారు. అయితే ఆ సభలో ఆపరేషన్ కగార్ పై మాత్రమే మాట్లాడిన కేసీఆర్.. కేంద్రంపై ఎటువంటి విమర్శలు చేయకపోవడం నిజంగానే గమనార్హం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ సంధించిన ప్రశ్నల మాదిరిగానే గులాబీ సుప్రీం వ్యవహార శైలి ఉండడం.. గులాబీ పార్టీ నేతలను ఇబ్బందికి గురిచేస్తోంది. మరోవైపు కాంగ్రెస్ నాయకులు కూడా కమలం+గులాబీ కలిసిపోయాయని ప్రచారం చేస్తుండడం విశేషం.. కెసిఆర్ కుమార్తెనే ఇలాంటి ప్రశ్న వేయడంతో ఒక రకంగా కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చినట్టయింది.. కొంతమంది గులాబీ నాయకులు కవిత రాసిన లేఖలు ఫేక్ అని.. రేవంత్ రెడ్డి సృష్టి అని చెబుతున్నప్పటికీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. మరి ఈ డ్యామేజ్ ని గులాబీ నేతలు ఎలా కవర్ చేస్తారో చూడాలి.

# ఆపిల్ కు ట్రంప్ మళ్లా వార్నింగ్

న్యూయార్క్, మే 24, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌కు గట్టి హెచ్చరిక జారీ చేస్తూ అమెరికాలో అమ్ముడయ్యే ఐఫోన్‌లను తప్పనిసరిగా అమెరికాలోనే తయారు చేయాలని స్పష్టం చేశారు. ఒకవేళ భారత్‌లో కానీ లేదా ఇతర దేశాలలో కానీ తయారు చేస్తే వాటిపై కనీసం 25శాతం పన్నులు చెల్లించాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు.ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో.. “అమెరికాలో విక్రయించే ఐఫోన్‌లు భారత్‌లోనో, లేదా మరెక్కడో కాకుండా అమెరికాలోనే తయారు కావాలని నేను టిమ్ కుక్‌కు చాలా కాలం క్రితమే చెప్పాను” అని పేర్కొన్నారు. ఒకవేళ అలా జరగకపోతే 25శాతం టారిఫ్‌లు కట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వార్త బయటపడగానే ఐఫోన్ తయారీ కంపెనీ ఆపిల్ షేర్లు ప్రీమార్కెట్ ట్రేడింగ్‌లో 3శాతం పైగా పడిపోయాయి.అసలు విషయం ఏమిటంటే.. చైనాపై ట్రంప్ విధించిన పన్నుల కారణంగా ఆపిల్ తన ఐఫోన్ల తయారీని చైనా నుంచి భారత్‌కు మార్చాలని చూస్తోంది. తమ సప్లై చైన్‌లను సర్దుబాటు చేసుకునే ప్రణాళికలో భాగంగా ఈ చర్య చేపట్టింది. అయితే, ఆపిల్ తీసుకున్న ఈ నిర్ణయం ట్రంప్‌కు తీవ్ర ఆగ్రహాన్ని తెచ్చిపెట్టింది. గత వారం తన మిడిల్ ఈస్ట్ పర్యటనలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించి.. “నిన్న నాకు టిమ్ కుక్‌తో చిన్న సమస్య వచ్చింది. అతను భారతదేశం అంతటా తయారీ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాడు. మీరు భారతదేశంలో నిర్మించడం నాకు ఇష్టం లేదు. ఆపిల్ అమెరికాలోనే తమ ఉత్పత్తిని పెంచుకోవాలి” అని ట్రంప్ అన్నారు.టారిఫ్‌లు, భౌగోళిక రాజకీయ ఆందోళనల మధ్య చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి వచ్చే ఏడాది చివరి నాటికి తన అమెరికా ఐఫోన్ సరఫరాలో ఎక్కువ భాగాన్ని భారతదేశం నుంచి పొందాలనే ఆపిల్ ప్రణాళికను ట్రంప్ వ్యాఖ్యలు దెబ్బతీశాయి. ప్రస్తుతం ఆపిల్ తన ఐఫోన్‌లలో ఎక్కువ భాగం చైనాలో తయారు చేస్తుంది. అమెరికాలో స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తి అస్సలు లేదు.చైనాలో కోవిడ్ లాక్‌డౌన్‌ల వల్ల అతిపెద్ద ప్లాంట్‌లో ఉత్పత్తి దెబ్బతిన్నప్పుడు, ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ (చైనా) నుంచి ఆపిల్ దాని సరఫరాదారులు వేగంగా దూరంగా కదులుతున్నారు. భారతదేశంలో తయారు చేయబడిన ఐఫోన్‌లలో ఎక్కువ భాగం దక్షిణ భారతదేశంలోని ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ ఫ్యాక్టరీలో అసెంబుల్ చేయబడుతున్నాయి. విస్ట్రాన్ కార్ప్ స్థానిక వ్యాపారాన్ని కొనుగోలు చేసిన టాటా గ్రూప్ ఎలక్ట్రానిక్స్ తయారీ విభాగం, అలాగే భారతదేశంలో పెగట్రాన్ కార్ప్ కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ఈ సంస్థలు కూడా కీలకమైన సరఫరాదారులుగా ఉన్నాయి. టాటా, ఫాక్స్‌కాన్ కూడా దక్షిణ భారతదేశంలో కొత్త ప్లాంట్లను నిర్మిస్తున్నాయి. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ గతంలో నివేదించింది. మార్చి వరకు 12 నెలల్లో ఆపిల్ భారతదేశంలో ఏకంగా 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను అసెంబుల్ చేసింది. ఇది అంతకు ముందు సంవత్సరం కంటే ఉత్పత్తిలో దాదాపు 60శాతం పెరుగుదలను సూచిస్తుంది. ట్రంప్ హెచ్చరికతో ఆపిల్ భవిష్యత్ వ్యూహాలు ఎలా మారతాయో వేచి చూడాలి. అమెరికాలోనే ఐఫోన్‌లను తయారు చేయాలన్న ట్రంప్ ఒత్తిడికి ఆపిల్ లొంగుతుందా, లేక ఇండియాలో విస్తరణ ప్రణాళికలను కొనసాగిస్తుందా అనేది చూడాలి.

# రంగంలోకి సర్వేయర్లు

కరీంనగర్, మే 24, (న్యూస్ పల్స్)తెలంగాణలో భూ భారతి చట్టం అమల్లోకి రావటంతో? కీలక మార్పులు రానున్నాయి. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సర్వే మ్యాప్ తప్పనిసరి చేశారు. దీంతో సర్వేయర్లు కీలకంగా మారనున్నారు. ఈ నేపథ్యంలో తొలి విడత కింద 5 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకువచ్చేందుకు సర్కార్ సిద్ధమైంది.భూ భారతి చట్టం అమల్లోకి రావటంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో కీలక మార్పులు రానున్నాయి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ కింద పలు మండలాల్లో ఈ చట్టం ప్రకారమే సేవలు అందుబాటులో రాగా? త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో సేవలు ప్రారంభం కానున్నాయి. కొత్త చట్టం ప్రకారం? భూమి రిజిస్ట్రేషన్ కావాలంటే సర్వే మ్యాప్ తప్పనిసరి. కాబట్టి?.సర్వేయర్ల వ్యవస్థను బలోపేతం చేసే దిశగా తెలంగాణ కసరత్తు చేస్తోంది.రాష్ట్రంలో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం చేపట్టాలని సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలి విడత కింద ఐదు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోబోతున్నారు. ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తి కాగా?. వీరందరికీ మే 26వ తేదీ నుంచి ఆయా జిల్లా కేంద్రాల్లోనే శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.సర్వేయర్లకు ఎంపికైన వారికి రెండు నెలల పాటు వీరికి శిక్షణ ఇవ్వనున్న?రు. శిక్షణ పూర్తైన వెంటనే ఆయా మండలాల్లో భూవిస్తీర్ణం , భూ లావాదేవీలను బట్టి ఆరు నుంచి ఎనిమిది మంది సర్వేయర్లను నియమించనున్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తాజాగా వెల్లడించారు.రిజిస్ట్రేషన్ సమయంలో ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్ దగ్గర భూములకు సంబంధించిన డాక్యుమెంట్లతోపాటు సర్వే పత్రాన్ని కూడా జత పరచాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగింది. ఇందుకు అనుగుణంగానే సర్వే విభాగాన్ని పూర్తి స్థాయిలో బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.రాష్ట్రంలో నిజాం కాలం నుంచి సర్వే జరగని ,ఇప్పటివరకు సర్వే రికార్డులు లేని 413 నక్షా గ్రామాలలో రీసర్వే చేపట్టనున్నారు. ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్ , జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామం, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ , ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాలను ఎంపిక చేశారు.ఈ ఐదు గ్రామాల్లో ముందుగా గ్రామసభలు నిర్వహించి సర్వేకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. నెలరోజుల్లో ఈ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం?. అధికారులను ఆదేశించింది. దీంతో అధికారులు ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు.

# పాపం జీవనరెడ్డికి కష్టాలు

కరీంనగర్, మే 24, (న్యూస్ పల్స్)కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్న జీవన్ రెడ్డికి కష్టాలు ఇప్పట్లో తొలిగేటట్లు కనిపించడం లేదు. జీవన్ రెడ్డికి పదవులు దక్కే అవకాశాలు కనిపించడం లేదు. అలాగని ఆయన పార్టీలో కామ్ గా కూర్చుని ఉండే అవకాశాలు కూడా అంతే కనిపించడం లేదు. జగిత్యాల కాంగ్రెస్ పార్టీకే ఇది పరిమితమయిందనుకుంటే పొరపాటు. అసలు సీనియర్ నేతలకు కాంగ్రెస్ లో పదవులు దక్కుతాయా? అన్న అనుమానం జీవన్ రెడ్డిని చూసిన వారికి ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. సుదీర్ఘకాలంగా, పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా కాంగ్రెస్ జెండాను వదలకుండా పోరాడిన ఈ నేతను ఇలా చులకన చేసిచూడటమేంటన్న కామెంట్స్ సోషల్ మీడియాలో బాగా కనిపిస్తున్నాయి... సీనియర్ నేత జీవన్ రెడ్డి గతంలో తన ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురి కావడంతో మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంత ఫ్రస్టేషన్ కు లోనవుతున్నారో అర్థమవుతం?ది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తాను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని, అయినా పార్టీ కోసం భరిస్తూ వస్తున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. కొన్ని దశాబ్దాలుగా ఆయన కాంగ్రెస్ లో కీలక నేతగా కొనసాగుతున్నారు. దాదాపు నలభై ఏళ్ల నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారు. తొలుత టీడీపీ నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమయినా తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన కొనసాగుతున్నారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజీవ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న నాటి నుంచి జీవన్ రెడ్డి లో అసహనం పెరిగింది.

# నేటి నుండి రోహిణి కార్తె ప్రారంభం



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

రోహిణి కార్తే వచ్చింది అంటే వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోకండ్లు పగిలే ఎండలు ఉంటాయి అనే నానుడి మనలో మెదలాడుతూ ఉంటుంది. నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తోలి రోజులలో కొద్ది కొద్దికగా ఉగాది నుండి తాపం పెరుగుతుంది. దిన దిన ప్రవర్ధనమానంగా సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని మనకు చూపిస్తాడు. రోహిణి కార్తే సూర్యుడు రోహిణి నక్షత్రంలోకి ప్రవేశించడాన్ని సూచిస్తుంది మరియు సాంప్రదాయకంగా సంవత్సరంలో అత్యంత వేడిగా ఉండే పక్షం రోజులుగా పరిగణించబడుతుంది. రోహిణి కార్తీ సాధారణంగా మే 3వ లేదా చివరి వారంలో ప్రారంభమవుతుంది మరియు కాన్పుల రోజులు

**-రోహిణి కార్తె అంటే ఏంటీ ?**
**-ఎండలు ఎందుకు ఎక్కువగా ఉంటాయి..?**

దాదాపు 15 రోజుల పాటు కొనసాగుతాయి. మామూలుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి. మరి ఈ సంవత్సరం రోహిణి కార్తె ఏలా ఉంటుందో గమనిద్దాం. తేదీ. ఈ సంవత్సరం రోహిణి కార్తే మే 25 న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తె ఉంటుంది. మామూలుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి. అన్ని కార్తెల కన్నా రోహిణి కార్తె అంటే బంబేలెత్తిపోతారు. ఈ కార్తెలో ఎండలు మండిపోతాయని చెప్పడానికి బదులు రోహిణి కార్తెలో ఎండలకు రోళ్లు పగులుతాయంటారు. అంటే వేడి తీవ్రత ఏ రేంజ్ లో ఉంటుందో అని చెప్పడమే దీని ఉద్దేశం..రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు , ఎండ తీవ్రతలు , అగ్ని ప్రమాదాలు , ఉక్కపోతలు ఉంటాయి. ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్దలు తీసుకోవాలి. ఎక్కువ మట్టికుండ నీళ్ళు త్రాగడం , మజ్జిగా , పండ్ల రసాలు , కొబ్బరినీళ్ళు , నిమ్మరసం , రాగి జావ , ఫలుదా లాంటివి ఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది కొంత ఉపశమనం లభిస్తుంది. మసాలాకు సంబంధించిన ఆహార పదార్థాలు , వేపుళ్ళు , పచ్చళ్ళు , ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్థాలు తినకూడదు. నీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయండి. అన్నిరకాల వయసు్సు వారు ఎక్కువ కాటన్ దుస్తులు వాడండి , తెల్లని రంగు కల్గినవి , తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష్ణ తాపం నుండి ఉపశమనం లభిస్తుంది. శారీరక తాపం తగ్గుతుంది. చిన్నపిల్లలకు మీరు ఉండే ఇంటి ఉష్ణోగ్రత తీవ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చండి. ఎవరైనా సరే ముదురు రంగు దుస్తులు వేయకపోవడం ఉత్తమం. ముఖ్యంగా సాటి జీవులైన పశు , పక్ష్యాదులకు త్రాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయండి. బాటసారులు ఎవరైనా సరే వాళ్ళు అడగక పోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నీళ్ళను అందివ్వండి. ఇలాంటి సంఘ సేవా కార్యక్రమాలు చేయుడం వలన మీకున్న గ్రహభాదలు నివారణకు మార్గమై కొంత ఉపశమనం లభిస్తుంది.

## నేడు అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 25న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. తప్పిపోయిన పిల్లల, అపహరణకు గురైన పిల్లల గురించి ప్రజల్లో అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. 2001 నుండి 6 ఖండాల్లోని 20కి పైగా దేశాల్లో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. 1979, మే 25న న్యూయార్క్ లో పాఠశాలకు వెళుతున్న ఆరేళ్ల పిల్లవాడైన ఎటాన్ పాట్జ్ అదృశ్యమయ్యాడు. ఎప్పటికీ చేధించలేని మిస్టరీగా ఆ కేసు మిగిలిపోయింది. అంతేకాదు దేశవ్యాప్తంగా అనేకమంది ప్రజలు కోపంతో రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తంచేస్తూ, ర్యాలీలు తీశారు. 1983లో యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ మే 25ను ఎటాన్ పాట్జ్ జ్ఞాపకార్థంగా అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవంగా ప్రకటించాడు. 2001, మే 25న మొట్టమొదటిసారిగా ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. 1998లో యునైటెడ్ స్టేట్స్ లో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లోయిటెడ్ చిల్డ్రన్ (ఐసీఎంఈసీ) అనే సంస్థ ప్రారంభించారు. పిల్లల అపహరణ, పిల్లలపై లైంగిక వేధింపులు, పిల్లల దోపిడి లేకుండా ప్రపంచాన్ని సురక్షితమైన ప్రదేశంగా మార్చడానికి పనిచేస్తున్న లాభాపేక్షలేని సంస్థ ఇది.అల్బేనియా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బెలారస్, బెల్జియం, బ్రెజిల్, కెనడా, చిలీ, కోస్టారికా, ఈక్వడార్, జర్మనీ, గ్రీస్, గౌతమాలా, ఐర్లాండ్, ఇటలీ, జమైకా, లుధియానా, మెక్సికో, నెదర్లాండ్స్, పోలాండ్, పోర్చుగల్, రష్యా, సెర్బియా, దక్షిణ కొరియా, స్పెయిన్, తైవాన్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ వంటి 29 దేశాలు ఈ ఐసీఎంఈసీ పరిధిలో పనిచేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పిల్లల అపహరణ సమస్యను గుర్తించడానికి, పిల్లలను సంరక్షణకు తీసుకోవలసిన కొన్ని చర్యల గురించి తల్లిదండ్రులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేలా ఐసీఎంఈసీ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

## అయోధ్యలో వేగంగా రామమందిర పనులు

### సప్త మందిర విభాగం నిర్మాణం పూర్తి

లక్నో, మే 24, అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయ నిర్మాణ పనులు ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఆలయ నిర్మాణం పనులకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఈరోజు పంచుకున్నారు. రామ దర్బారలో ప్రతిష్ఠించాల్సిన దైవిక విగ్రహాలు ఈ రోజు ఎప్పుడైనా ఆలయ ప్రాంగణానికి చేరుకోవచ్చని చెప్పారు. ఈ విగ్రహాలను మొదటి అంతస్తులో ప్రతిష్ఠిస్తారు. రామ దర్బార్ లో శ్రీరాముడు, సీత దేవి, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలు కొలువు



దీరనున్నారు. ప్రాణ ప్రతిష్ఠకి సంబంధించిన మతపరమైన ఆచారాలు జూన్ 3 నుంచి ప్రారంభమై జూన్ 5న ముగుస్తాయి. ఈ ప్రత్యేక సందర్భానికి ముందు.. ప్రధాన ఆలయ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయి. ప్రాకారము, శేషావతార ఆలయం వంటి మిగిలిన నిర్మాణం పనులు సెప్టెంబర్ , అక్టోబర్ మధ్య పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు.సప్త మందిర విభాగం నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. అక్కడ ఋషులు, సాధువుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. అంతేకాదు ఈ ఆలయం మధ్యలో ఉన్న పుష్కరణి నిర్మాణం కూడా పూర్తయింది. నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ప్రకారం.. 2020 లో నిర్ణయించిన నిర్మాణ ప్రణాళికలోని అన్ని పనులు 2025 ఏడాది చిరకి పూర్తవుతాయి.ఆలయానికి సంబంధించిన గేట్ల గురించి మాట్లాడుకుంటే.. నాలుగు ప్రధాన గేట్లు నిర్మిస్తున్నారు. వీటిలో ఉత్తర ద్వారం మే నాటికి సిద్ధంగా ఉండాల్సి ఉంది.. అయితే నిర్మాణంలో తలెత్తిన కొన్ని సాంకేతిక అడ్డంకుల కారణంగా.. ఈగేటు ఇప్పుడు జూన్ 30 నాటికి పూర్తవుతుంది. దీని తరువాత గేట్ నంబర్ 11 నిర్మాణం ఆగస్టు చివరి నాటికి పూర్తవుతుంది. గేట్ నంబర్ 3 నిర్మాణం పని ప్రారంభమవుతుంది.దీనితో పాటు ఆడిటోరియం, అతిథి గృహం, ఇతర సౌకర్యాల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. రామమందిర నిర్మాణం షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది, త్వరలో ఈ దివ్య నివాసం పూర్తవుతుందని చెప్పారు నృపేంద్ర మిశ్రా.

# ట్రంప్.. మరో షాక్...

### 788 మంది భారతీయ విద్యార్థుల పరిస్థితేలంటి?

న్యూఢిల్లీ, మే 24, )అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ యూనివర్సిటీ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత ఆగే సంకేతాలు కనిపించడం లేదు. ఇంతలో, ట్రంప్ ప్రభుత్వం ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విదేశీ విద్యార్థులు ప్రస్తుతానికి హార్వర్డ్‌లో ప్రవేశం పొందలేరు. విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని నిలిపివేసిస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీంతో భారతదేశం తోపాటు ప్రపంచంలోని ఇతర దేశాల విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తోంది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టి నోయెమ్, ఈ మేరకు హార్వర్డ్



విశ్వవిద్యాలయానికి లేఖను పంపారని న్యూయార్క్ టైమ్స్ ఈ వార్తను అందించింది. "హార్వర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి, విద్యా మార్పిడి ప్రవేశ కార్యక్రమం గుర్తింపు రద్దు చేస్తున్నట్లు తెలియజేయడానికి లేఖ వ్రాస్తున్నాను, ఇది వెంటనే అమలులోకి వస్తుంది" అని నోయెమ్ లేఖలో రాశారు.హార్వర్డ్ అధికారిక రికార్డుల ప్రకారం, ప్రతి సంవత్సరం 500 నుండి 800 మంది భారతీయ విద్యార్థులు ఇక్కడ ప్రవేశం పొందుతున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుండి దాదాపు 6,800 మంది విద్యార్థులు ఇక్కడికి వస్తారు. ఈ సంవత్సరం 788 మంది భారతీయ విద్యార్థులు ప్రవేశం పొందారు. ఇప్పుడు అలాంటి పరిస్థితిలో, ఈ విద్యార్థుల సమస్యలు పెరగబోతున్నాయి. విదేశీ విద్యార్థులు వేరే సంస్థలో అడ్మిషన్ తీసుకోవాలని లేదా అమెరికాలో వారి చట్టపరమైన హోదాను కోల్పోవాలని కోరారు. అందువల్ల, భారతీయ విద్యార్థులు మరొక సంస్థలో ప్రవేశం పొందే అవకాశం ఉంటుంది. వారు అలా చేయకపోతే, వారు అమెరికా వదిలి వెళ్ళవలసి రావచ్చు.హార్వర్డ్‌లో ప్రస్తుత సెమిస్టర్ పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రం ఒక ఉపశమన వార్త. వారు తమ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలుగుతారు. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం కార్యదర్శి క్రిస్టి నోయెమ్ తన లేఖలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ ప్రభుత్వం చేసిన మార్పు 2025-26 విద్యా సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని ఆయన రాశారు.డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ మధ్య వివాదం నెలకొంది. ట్రంప్ పరిపాలన తన సొంత కోరికల ప్రకారం విశ్వవిద్యాలయాన్ని నడపాలని కోరుకుంటుంది. కానీ హార్వర్డ్ దీనికి పూర్తిగా సిద్ధంగా లేదు. యూదులపై ద్వేషాన్ని ఆపడంలో హార్వర్డ్ విఫలమైందని ట్రంప్ ఆరోపించారు. యూదు విద్యార్థులు, ప్రొఫెసర్లపై వివక్ష ఉందని ట్రంప్ సర్కార్ ఆరోపించింది. ఇప్పుడు విదేశీ విద్యార్థుల విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విశ్వవిద్యాలయంపై పెరుగుతున్న ఒత్తిడి ఇదే అనిపిస్తుందంటున్నారు నిపుణులు.

## ఝాన్సీరెడ్డి కు బిగిస్తున్న ఉచ్చు

వరంగల్, మే 24, ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలలో పాలకుర్తి నియోజకవర్గంలో పొందిన విషయం అత్యంత ముఖ్యమైనది. ఎందుకంటే ఈ నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు వరుస విజయాలు సాధించుకుంటూ వస్తున్నారు. పైగా ఇక్కడ గెలిచిన తర్వాత ఆయన మంత్రిగా కూడా పనిచేశారు. అయితే ఎర్రబల్లి దయాకర్ రావు ను ఓడించి యశస్విని రెడ్డి చరిత్ర సృష్టించారు. వాస్తవానికి ఆమె అత్త ఝాన్సీ రెడ్డి పోటీ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆమెకు ఉన్న వీసా, ఇతర ఇబ్బందుల వల్ల పోటీ చేయలేకపోయారు. అప్పటికప్పుడు తన కోడలిని పోటీలోకి దించారు. బలమైన దయాకర్ రావును ఓడించారు. ఓడించడం మాత్రమే కాకుండా.. పాలకుర్తి నియోజకవర్గం లో తన రాజకీయ ప్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే దయాకర్ రావు కంచుకోటల లాగా ఉన్న ప్రాంతాలలో స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేస్తున్నారు. ఇందులో కొన్ని రకాల ఇబ్బందులు ఉన్నప్పటికీ.. ఝాన్సీ రెడ్డి ? యశస్విని రెడ్డి దూసుకుపోతున్నారు. అయితే ఇప్పుడు ఝాన్సీ రెడ్డికి తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇవ్వడంతో ఒకసారిగా పాలకుర్తిలో, తెలంగాణ రాష్ట్రంలో సంచలనం నెలకొంది.2017లో ఝాన్సీ రెడ్డి, ఆమె భర్త రాజేందర్రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని తొర్రూరు మండలం గుర్తురు గ్రామంలో 75 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమిని ఝాన్సీ రెడ్డి ఫెమా నిబంధనలను ఉల్లంఘించి కొనుగోలు చేశారని దామోదర్ రెడ్డి అనే వ్యక్తి అప్పట్లో ఆరోపణలు చేశారు. అంతేకాదు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నాడు నిబంధనలకు విరుద్ధంగా ఝాన్సీ రెడ్డికి అప్పటి రెవెన్యూ అధికారులు పాస్బుక్ మంజూరు చేశారని ఆరోపించారు. దానికి సంబంధించిన ఆధారాలను హైకోర్టుకు సమర్పించారు. అతడు సమర్పించిన ఆధారాలతో ఏకీభవించిన తెలంగాణ హైకోర్టు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీసీఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ కు నోటీసులు జారీ చేసింది. అయితే ఈ భూమి విషయంలో విచారణ మొత్తం పూర్తి చేసి.. నివేదిక అందించాలని ఈడి జాయింట్ డైరెక్టర్ కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. 2017లో ఝాన్సీ రెడ్డి యాక్టివ్ పొలిటిషన్ కాదు. అప్పటికి ఆమె రాజకీయాల్లోకి రావాలి అని కూడా అనుకోలేదు. కాకపోతే ఓ ప్రజా ప్రతినిధిని పూర్తిస్థాయిలో నమ్మారని.. అతడి వ్యవహార శైలి నచ్చకపోవడంతో.. నేరుగా ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని.. తనకు నిబంధనలు అడ్డుగా ఉండడంతో కోడల్ని ఎమ్మెల్యేగా పోటీలో ఉంచారని.. నువ్వా నేనా అన్నట్టుగా సాగిన పోటీలో గెలిపించుకున్నారని పాలకుర్తి నియోజకవర్గం లో ఇప్పటికీ ప్రచారం జరుగుతోంది. అయితే ఝాన్సీ రెడ్డి పై అక్కసు తోనే దామోదర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించాడని కాంగ్రెస్ నాయకుల ఆరోపిస్తున్నారు. దామోదర్ రెడ్డి వెనుక ఓ బలమైన నాయకుడు ఉన్నారని విమర్శిస్తున్నారు. ఝాన్సీ రెడ్డి నిబంధనలను ఉల్లంఘించలేదని.. అంతా న్యాయబద్ధంగానే భూములు కొనుగోలు చేశారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.. అయితే ఈ భూ వ్యవహారం ఎటు దారితీస్తుందో చూడాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# గులాబీలో కోవర్టుల కలకలం


హైదరాబాద్, మే 24, పార్టీలో కోవర్టులు ఉన్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని? వాటి వల్లే పార్టీకి నష్టమంటూ కుండబద్ధలు కొట్టారు. తనపై కుట్ర చేశారని.. అందులో భాగంగానే లేఖను లీక్ చేశారని ఆరోపించారు. అయితే కవిత ఎవర్నీ ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనేది హాట్ టాపిక్ గా మారింది."ఎల్కతుర్తి సభ తర్వాత రెండు వారాల క్రితం పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాశా. అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావడం లేదు. కేసీఆర్ కుమార్తెనైన నేను రాసిన లేఖ లీక్ అయింది. దీన్ని బట్టి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నా పరిస్థితే ఇలా ఉంటే మిగిలిన వారి పరిస్థితేంటి? నా లేఖ లీక్ వెనుక ఎవరో ఉండి ఉండొచ్చు"? ఇవి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన తాజా వ్యాఖ్యలు?! లేఖ రాసింది నిజమేనని స్పష్టం చేసిన ఆమె?. పార్టీలో కోవర్టులు ఉన్నారని? కేసీఆర్ చుట్టు దెయ్యాలున్నాయని ఆరోపించారు. అయితే కవిత చేసిన ఈ వ్యాఖ్యలు? పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావటం లేదని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. లేఖ లీక్ వెనక కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కవిత చేసిన ఈ ఆరోపణలతో అనేక అంశాలు తెరపైకి వస్తున్నాయి. అసలు కవిత లేఖను నేరుగా కేసీఆర్ కు ఇచ్చారా?? లేక ఎవరితోనైనా పంపారా..? అన్న ప్రశ్న ప్రధానంగా తెరపైకి వస్తోంది. అంతేకాదు రాసిన లేఖ కేసీఆర్ కు చేరినప్పటికీ? బయటికి లీక్ చేసిందెవరు?? చేయాల్సిన అవసరం ఏం వచ్చిందన్న చర్చ జరగుతోంది.పార్టీ అధినేతకు సొంత కుమార్తె కవిత అంతర్గతగా రాసిన లేఖ బయటికి రావటమంటే చిన్న విషయం కాదు. ఇదే అనుమానాన్ని కూడా కవిత కూడా వ్యక్తం చేశారు. తనకే ఇలాంటి పరిస్థితి ఉంటే? మిగిలిన వారి పరిస్థితేంటి అని ప్రశ్నించారు. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయని ముందుగానే చెప్పానని?అందులో భాగంగానే ఇదంతా జరిగిందని కూడా వ్యాఖ్యానించారు. లేఖ బహిర్గతం కావడంపై పార్టీలో ఉన్న అందరం ఆలోచించుకోవాల్సిన విషయమంటూ హితవు పలికారు.సొంత పార్టీలోని నేతలే కుట్రలు చేస్తున్నారని కవిత ఆరోపించటం సంచలనంగా మారింది. అంతే కాదు కేసీఆర్ చుట్టు కొన్ని దెయ్యాలున్నాయని అన్నారు. ఈ కామెంట్స్ పార్టీలో ప్రకంపనలు సృషిస్టున్నాయి. అధికారం కోల్పోయిన తర్వాత? కేసీఆర్ ఫామ్ హౌస్ కేంద్రంగానే రాజకీయాలు చేస్తున్నారు. సందర్భాన్ని బట్టి తెలంగాణ భవన్ లేదా నందినగర్ లోని తన నివాసానికి వస్తున్నారు. పైగా కేసీఆర్ చుట్టూ అతికొద్ది మంది నేతలే ఉంటారు. వీరిలో పార్టీలోని నేతలతో పాటు కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. వీరిలో ఎవర్నీ ఉద్దేశించి? కవిత వ్యాఖ్యలు చేశారనేది అతిపెద్ద ప్రశ్నగా మారింది.తాజా పరిణామాల నేపథ్యంలో కవితపై నిజంగానే సొంత పార్టీ నేతలు కుట్ర చేశారా?? అన్న చర్చ గట్టిగా జరుగుతోంది. కవిత ఆరోపిస్తున్నట్లు కేసీఆర్ చుట్టు ఉన్న దెయ్యలెవరు..? లేఖను బయటపెట్టిన కోవర్టులెవరు..? కవితను టార్గెట్ చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. కవిత వ్యాఖ్యల నేపథ్యంలో? గులాబీ బాస్ కేసీఆర్ రియాక్షన్ ఎలా ఉండబోతుందనేది కూడా ఉత్కంఠను రేపుతోంది?! కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ కవిత తీరు కూడా చర్చనీయాంశంగానే ఉంది. బీసీ అజెండాతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకెళ్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ జెండా కాకుండా?. కవిత కేంద్రంగానే ఇదంతా నడుస్తోంది. జిల్లా పర్యటనలు చేస్తూ తమ మార్క్ ను చూపించే ప్రయత్నం చేస్తున్నారు. సామాజిక తెలంగాణ సాధించుకోలేపకపోయామంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్రస్థాయిలో చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే.కొద్దిరోజుల కిందట మీడియాతో మాట్లాడిన కవిత? తనపై కుట్రలు చేస్తున్నారంటూ కూడా మాట్లాడారు. వాళ్లెవరో తనకు తెలుసని? టైమ్ వచ్చినప్పుడు బయటపెడతానంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించాల్సిన బాధ్యత పార్టీపై కూడా ఉందంటూ ఆవేదనను వ్యక్తపరిచేలా మాట్లాడారు. అయితే కవిత?. పార్టీలోని ఒక్కరిద్దరూ నేతలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని పార్టీ అధినేత కేసీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లారని తెలుస్తోంది..!ఎమ్మెల్సీ కవిత తీరు చూస్తుంటే పార్టీలోని పరిస్థితులపై ఆమె తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే ఆమె చేస్తున్న వ్యాఖ్యలతో పాటు తాజాగా లేఖ లీక్ వంటి అంశాలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయని చెప్పొచ్చు. పార్టీ నుంచి తనని సైడ్ చేస్తున్నారనే భావన ఆమెలో బలంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పార్టీలో తన ప్రియారిటీని తగ్గించే పరిణామాలు కనిపిస్తున్నాయనే భావనలో కూడా కవిత ఉన్నట్లు తెలుస్తోంది?! ఏది ఎలా ఉన్నా తమ నాయకుడు కేసీఆరే అని? ఆయన నాయకత్వమే తెలంగాణకు మేలు జరుగుతుందనే విషయం స్పష్టం చేయటంతో?ఆమెకు మరో ఆలోచన లేదనే విషయం కూడా చెప్పకనే చెప్పేసింది?!

## ఇక మైసూర్ పాక్ కాదు... శ్రీ

హైదరాబాద్, మే 24. (న్యూస్ పల్స్)పహల్‌గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై భారత ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మరోవైపు భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో కొందరు మైసూర్‌పాక్ పేరును మార్చాలని సూచించారు. దాంతో జైపూర్‌లోని ప్రముఖ త్యోహార్ స్వీట్స్ యజమాని వెంటనే స్పందించారు. తన దుకాణంలో మైసూర్ పాక్ స్వీట్ పేరులోని 'పాక్' పదాన్ని తొలగించి 'మైసూర్ శ్రీ'గా పేరు మార్చారు. దేశంపై భక్తి భావంతో తీసుకున్న ఈ నిర్ణయంపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు నెటిజన్లు.షాప్ యజమాని అంజలి జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. వీరి మెనూలోని మైసూరు పాక్ ఇకపై మైసూరు శ్రీగా, మోతీ పాక్-మోతీ శ్రీగా, ఆమ్ పాక్-ఆమ్ శ్రీగా, గోండ్ పాక్-గోండ్ శ్రీగా, స్వర్ణ భస్మ పాక్-స్వర్ణ భస్మ శ్రీగా, చందీ భస్మ పాక్-చందీ భస్మ శ్రీగా పేరు మార్చబడ్డాయి. అయితే "పాక్" అనే పదం కన్నడలో చక్కెర సిరప్‌ను సూచిస్తుంది.

## ఆందోళన అక్కర్లేదు'.. హర్యానాలో కొవిడ్ కేసులపై ఆర్థిక మంత్రి ఆర్తి సింగ్

: దేశంలో కొవిడ్ కేసులు మెల్లమెల్లగా విస్తరిస్తున్నాయి. దాదాపు అన్ని రాష్ట్రాల్లో కొత్తగా కొవిడ్ కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా హర్యానా రాష్ట్రం లో కూడా కొవిడ్ కాలు మోపింది. ప్రస్తుతం అక్కడ నాలుగు యాక్టివ్ కొవిడ్ కేసులు ఉన్నాయి. ఆ నలుగురు కొవిడ్ పేషెంట్ల లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. రెండు కేసులు గురుగ్రామ్‌లో నమోదు కాగా, మరో రెండు కేసులు ఫరీదాబాద్‌లో నమోదయ్యాయి.అయితే తమ రాష్ట్రంలో కరోనా కలకలంపై హర్యానా ఆర్థిక మంత్రి ఆర్తి సింగ్ స్పందించారు. రాష్ట్రంలో నాలుగు కేసులు నమోదయ్యాయని, వాటి గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని



అన్నారు. మహమ్మారి మరింత విస్తరిస్తే కట్టడి చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం నలుగురు కొవిడ్ పేషెంట్‌లు హోమ్ క్వారంటైన్‌లో ఉన్నట్లు తెలిపారు.ఇంతకుముందు గురుగ్రామ్‌కు చెందిన మరో వ్యక్తికి కూడా కరోనా సోకిందని, ఇప్పుడు అతడు ఆ వైరస్ ప్రభావం నుంచి పూర్తిగా కోలుకున్నాడని మంత్రి తెలిపారు.

# నకిలీ విత్తనాల దందా

నిజామాబాద్, మే 24, (న్యూస్ పల్స్) వానాకాలం సాగు మొదలవకముందే రైతులకు నకిలీ విత్తనాల బెడద ఎదురవుతోంది. కొందరు దళారులు అమాయక రైతులనే లక్ష్యంగా చేసుకొని నాసిరకం విత్తనాలను అంటగడుతున్నారు. దళారుల మాటలు నమ్మి, నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతన్న లు మోసపోతున్నారు. నకిలీ విత్తనాల రవాణాను కట్టడి చేయాల్సిన సంబంధిత అధికారులు నామమాత్రపు దాడు లతో కొన్ని కేసులు నమోదు చేసి చేతు లు దులుపేసుకుంటున్నారు.యేటా వానాకాలం సాగుకు ముందు ఏప్రిల్, మే నెలల్లో వీటి విక్రయాలు గుట్టుగా సాగిపోతున్నాయి. నకిలీ విత్తనాల వల్ల అన్నదాతలతో పాటు సేద్యరంగమే తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి. సరైన పంట దిగుబడులు రాక ఇబ్బందులు పడుతున్న రైతన్నల పాలిట నకిలీ విత్తనాలు శరాఘాతమవుతున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లోని అమాయక రైతులే లక్ష్యంగా అధిక దిగుబడుల ఆశచూపి నకిలీ విత్తనాలను అంటగడుతున్నారు. రాష్ట్రంలోని సరిహద్దు జిల్లాలైన కామారెడ్డి, సంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్ తదితర జిల్లాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక నుంచి నకిలీ విత్తనాలు వెల్లువె త్తుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా నకిలీ పత్తి విత్తనాల దందా యథేచ్ఛగా సాగుతోంది. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో అమాయక రైతులే లక్ష్యంగా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు. ఉమ్మడి జిల్లాకు మూడు వైపులా మహారాష్ట్ర సరిహద్దుగా ఉండటంతో ఆ రాష్ట్రం నుంచి ఎక్కువగా నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయి.నార్నూ ర్, జైనూర్ గాదిగూడ, బేలా, ఇచ్చోడ, లింగాపూర్, సిర్పూర్(యు), తిర్యాణీ, కెరమెరి, వాంకిడి, కౌటాల, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట్, బెజ్జూర్, భైంసా, కడెం తదితర మండలాల్లో జోరుగా నకిలీ పత్తి విత్తనాల దందా కొనసాగుతోంది. జిల్లావ్యాప్తంగా ప లు ప్రాంతాల్లో దాడులు చేసి పెద్దఎత్తున నకి లీ విత్తనాలను స్వాధీనం చేసుకోవటంతో పాటు పలువురిపై కేసులు నవెూదు చేశారు.ఆదిలాబాద్ జిల్లా మావల పీఎస్ పరిధి రామ్‌నగర్ కాలనీలోని ఓ గోదాంలో పెద్దఎత్తున నకిలీ విత్తనాలు నిల్వ ఉంచారన్న సమాచారం అందుకున్న పోలీసులు రూ.10 లక్షల విలువైన నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని, 8 మందిపై కేసు నమోదు చేశా రు. పెంచికల్‌పేట్ మండల శివారులోని బ్రి డ్జి సమీపంలో రూ.12 లక్షల విలువైన 4 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నా రు.తాజాగా ఈ నెల 4న చింతలమానేపల్లి మండలంలో రూ.10.50 లక్షల విలువజేసే 300 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీ నం చేసుకున్నారు. వానాకాలం, యాసంగి సీజన్ల ఆరంభంలో ఇలాంటి ఘటనలు నిత్యకృత్యమవుతున్నాయికామారెడ్డి జిల్లాలో ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్, బిచ్కుంద, గాంధారి, లింగం పేట్, తాడ్వాయి, సదాశివ్‌నగర్, మాచారెడ్డి, భిక్కనూర్, రామారెడ్డి, రాజంపేట, పిట్లం, పెద్ద కొడప్‌గల్, నిజాంసాగర్, మద్నూర్ తదితర మండలాల్లోని రైతులు నకిలీ విత్తనాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు.విత్తనా లు అమ్మే వ్యాపారుల దుకాణాలను సీజన్ ప్రారంభంలోనే వ్యవసాయ అధికారులు తనిఖీలు చేయాల్సి ఉండగా, మొక్కుబడిగా తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నా రు. మామూళ్లకు అలవాటుపడిన అధికారులు.. దీంతో నకిలీ విత్తన విక్రేతలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.గతేడాది కూడా అనేక నకిలీ విత్తనాల లీలలు జిల్లాలో వెలుగు చూశాయి. అధిక దిగుబడులు వస్తాయన్న ఆశతో, ఎక్కువ ధరలు పెట్టి విత్తనాలు కొనుగోలు చేసి, పం ట వేసిన రైతులకు నిరాశే మిగిలింది. కొన్ని ప్రాంతాల్లో రైతులు మొక్కజొన్న విత్తనాలు వేయగా పంట ఏపుగా పెరిగినా, కంకులు మాత్రం సరిగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వానాకాలం, యాసంగి సీజన్ల ఆరంభాల్లో గ్రామాల్లో ఎన్నికల వాతావరణమే నెలకొంటుంది. మా కంపెనీ విత్తనాలు కొనాలంటే.. మా కంపెనీ విత్తనాలు కొనాలంటూ ఆయా నకిలీ విత్తనాల విక్రేతలు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లోకి వచ్చి తమ విత్తనాలు వేస్తే అధిక దిగుబడు లు వస్తాయంటూ మైకుల్లో ప్రచారం చేస్తున్నారు. గ్రామగ్రామాన రైతులకు అవగా హన సదస్సులు ఏర్పాటు చేయడమే కాకుం డా,వారికి మధ్యాహ్న భోజనమూ ఏర్పాటు చేస్తున్నారు. పెద్ద రైతులకు దావతులు కూడా ఇస్తున్నారు. పుట్టగొడుగుల్లా కంపెనీల పేర్లు చెబుతూ రైతులను గందర గోళానికి గురిచేస్తున్నారు. దీంతో ఏ కంపెనీ విత్తనాలు నాటాలో తెలియక రైతులు గందరగోళానికి గురవుతున్నారు.గతేడాది నసు ర్లాబాద్‌లో ఏకంగా వందమంది రైతులు నకిలీ వరి విత్తనాలు విత్తి మోసపోయారు. సదరు డీలర్‌ను నిలదీయగా, తనకేమీ తెలియదంటూ బుకాయించడంతో లబోదిబో మన్నారు. జిల్లాలో వరి, మొక్కజొన్న, సో యా, పొద్దుతిరుగుడు, పత్తి, కంది, పెసర, మినుము తదితర పంటలు అధికంగా సాగవుతుండగా, ఆయా పంటలకు సంబంధిం చిన నకిలీ విత్తనాలు ప్రాచూర్యంలో ఉన్నాయి.సంగారెడ్డి జిల్లాలో రైతుల డిమాండ్‌కు అనుగుణంగా సకాలంలో విత్తనాలు అందకపోవడంతో దీన్ని దళారులు అవకాశంగా మలుచుకుంటున్నారు. ముఖ్యంగా సోయా, పత్తి విత్తనాల బెడద అధికంగా ఉంది. పక్కనే ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి నారాయణఖేడ్, జహీరాబాద్, అందోల్, సంగారెడ్డిల కు పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయి.గత రెండు సీజన్లలో నకిలీ విత్తనాలు విక్రయిస్తు న్న వారిపై సీడ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. ప్రతీ సీజన్‌లో అధికారులు దాడు లు నిర్వహిస్తున్నప్పటికీ, కొంతమంది డీలర్లు అధిక డబ్బుకు ఆశపడి అమ్మకాలు చేస్తున్నారు. మార్కెట్లో గడ్డి మందును తట్టుకొనే పత్తి (హెర్బిసైడ్ టోలరెంట్) విత్తనాలు అ మ్మితే నేరమని, ప్రభుత్వ అనుమతి లేనందున అలాంటి విత్తనాలు అమ్మినా, రైతులు కొని పొలంలో విత్తినా చట్టరీత్యా నేరమని అధికా రులు హెచ్చరిస్తున్నారు. గ్లైఫోసేట్ అనే గడ్డి మందును ఎవరైనా అమ్ముతున్న ట్టు తెలిస్తే సమాచారం ఇవ్వాలని అధికారులు కోరుతున్నారు. మెదక్ జిల్లాలో 80 శాతం వరి పంట పండించేందుకే ప్రాధాన్యమిస్తారు. 35 వేల ఎకరాల్లో మాత్రమే పత్తి పంట పండిస్తున్నారు. జిల్లాలో టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడు, పెద్దశంకరంపేట మం డలాల్లో పత్తి అధికంగా పండుతుంది. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయని, తనిఖీల ద్వారా కేసులు నమోదు చేసి అరికట్టేందుకు చర్యలు చేపడతామని మెదక్ జిల్లా వ్యవసాయాధికారి వినయ్‌కుమార్ వెల్లడించారు.రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరగడంతో కేటుగాళ్లు నకిలీ విత్తనాల దందాను జోరుగా సాగిస్తున్నారు.

## ఈపీఎఫ్‌పై వడ్డీ రేటును ప్రకటించిన కేంద్రం.. ఈ సారి ఎంతో తెలుసా..?




న్యూఢిల్లీ: ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ వడ్డీ రేటును కేంద్రం ప్రకటించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పీఎఫ్ ఖాతాలో డిపాజిట్లపై వడ్డీ రేటును 8.25శాతం వద్ద కొనసాగించాలని కేంద్రం నిర్ణయించింది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఫిబ్రవరి 28న జరిగిన సమావేశంలో వడ్డీ రేటును 8.25శాతం వద్దనే కొనసాగించాలని నిర్ణయించింది. అంతకుముందు 2023-24 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటును 0.10శాతం పెంచి 8.15శాతానికి పెంచిన విషయం తెలిసిందే2022-23లో 0.05శాతం పెంచి 8.10శాతం నుంచి 8.15శాతానికి పెంచింది. 2022లో ఈపీఎఫ్‌వో ఏడుకోట్ల మందికిపైగా చందాదారుల కోసం 2021-22 సంవత్సరానికి ఈపీఎఫ్‌వో వడ్డీని నాలుగు దశాబ్దాలకుపైగా 8.1శాతానికి తగ్గించింది. ఈ వడ్డీ రేటు 2020-21లో 8.5 శాతంగా ఉంది. అంతకుముందు 2020-21 సంవత్సరానికి ఈపీఎఫ్‌పై 8.10 శాతం వడ్డీ రేటు ఉండగా.. 1977-78 తర్వాత ఇదే అత్యల్పం. ఆ సమయంలో ఈపీఎఫ్ వడ్డీ రేటు కేవలం ఎనిమిది శాతం మాత్రమే.అయితే, ఈపీఎఫ్‌వో ??2019-20కి ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై వడ్డీ రేటును ఏడు సంవత్సరాల కనిష్ట స్థాయి 8.5 శాతానికి తగ్గించింది. ఇది 2018-19లో 8.65 శాతంగా ఉన్నది. ఈపీఎఫ్‌వో చందాదారులకు 2016-17లో 8.65 శాతం వడ్డీ రేటును, 2017-18లో 8.55 శాతం వడ్డీ రేటును అందించింది. వడ్డీ రేటు కొంచెం ఎక్కువగా ఉంది. 2015-16లో 8.8 శాతం చెల్లించింది. రిటైర్మెంట్ ఫండ్ బాడీ 2013-14.. 2014-15లో 8.75 శాతం వడ్డీని ఇచ్చింది. ఇది 2012-13లో 8.5 శాతం కంటే ఎక్కువగా ఉంది. 2011-12 సంవత్సరంలో వడ్డీ రేటు 8.25 శాతంగా ఉన్నది.

## బీఎస్ఎఫ్, ఐఏఎఫ్ సమాచారం పాక్‌కు చేరవేత.. వ్యక్తి అరెస్ట్



అహ్మదాబాద్: సరిహద్దు భద్రతా దళం భారత వైమానిక దళం (ఐఏఎఫ్)కు సంబంధించిన రహస్య సమాచారాన్ని ఒక వ్యక్తి పాకిస్థాన్‌కు చేరవేశాడు. దీంతో ఉగ్రవాద నిరోధక దళం (ఏటీఎస్) పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని కచ్‌లో ఈ సంఘటన జరిగింది. సహ్‌దేవ్ సింగ్ గోహిల్ ఆరోగ్య కార్యకర్తగా పని చేస్తున్నాడు. 2023 జూన్, జూలై మధ్యలో వాట్సాప్ ద్వారా అదితి భరద్వాజ్ అనే మహిళతో అతడు పరిచయం పెంచుకున్నాడని గుజరాత్ ఏటీఎస్ ఎస్పీ కే సిద్ధార్థ్ తెలిపారు. ఆమె పాకిస్థాన్ ఏజెంట్ అని ఆ తర్వాత అతడు తెలుసుకున్నాడని చెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న బీఎస్ఎఫ్, ఐఏఎఫ్ సైట్‌ల ఫోటోలు వీడియోలు ఆమె అడగటంతో వాట్సాప్ ద్వారా వాటిని పంపించాడని ఆరోపించారు.కాగా, 2025 ప్రారంభంలో గోహిల్ తన ఆధార్ వివరాల ద్వారా ఒక సిమ్ కార్డును కొనుగోలు చేశాడని, పాక్ మహిళా ఏజెంట్‌తో సంప్రదింపుల కోసం వాట్సాప్‌ను యాక్టివేట్ చేశాడని ఏటీఎస్ ఎస్పీ కే సిద్ధార్థ్ తెలిపారు. ఆ తర్వాత పాకిస్థాన్ ఏజెంట్ ఉపయోగిస్తున్న ఆ నంబర్ నుంచి బీఎస్ఎఫ్, ఐఏఎఫ్ సదుపాయాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు షేర్ చేసినట్లు చెప్పారు. గూఢచార చర్యకు పాల్పడిన గోహిల్‌కు గుర్తు తెలియని వ్యక్తి రూ.40,000 చెల్లించినట్లు ఏటీఎస్ నిర్ధారించిందని అన్నారు.మరోవైపు మే 1న గోహిల్‌ను పిలిచి ప్రశ్నించామని, దర్యాప్తు తర్వాత అరెస్ట్ చేసినట్లు ఏటీఎస్ ఎస్పీ కే సిద్ధార్థ్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న అతడి మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు చెప్పారు. సహ్‌దేవ్ సింగ్ గోహిల్‌తోపాటు పాక్ లేడీ ఏజెంట్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## భారత్‌లో చొరబాటుకు పాకిస్థానీ యత్నం.. కాల్చిచంపిన భద్రతా బలగాలు

భారత భూభాగంలోకి చొరబడేందుకు యత్నించిన పాకిస్థాన్ వ్యక్తిని సరిహద్దు భద్రతా దళాలు కాల్చిచంపాయి. శుక్రవారం అర్ధరాత్రి (అంటే తెల్లవారితే శనివారం) గుజరాత్ లోని బనస్కాంత్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని భద్రతా బలగాలు ఒక ప్రకటనలో వెల్లడించాయి.బీఎస్ఎఫ్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సరిహద్దును దాటి కంచె వైపు వస్తున్న ఓ పాకిస్థాన్ వ్యక్తిని భారత జవాన్‌లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమై అతడిని నిలువరించేందుకు ప్రయత్నించారు. అక్కడే ఆగిపోవాలని హెచ్చరించారు. అయినా అతడు లెక్కచేయకుండా ముందుకు రావడంతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతడు ప్రాణాలు కోల్పోయాడు.పహల్గాం ఉగ్రదాడి జరిగినప్పటి నుంచి సరిహద్దుల్లో భద్రతను బలగాలు కట్టుదిట్టం చేశాయి. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి 26 మంది ప్రాణాలు తీశారు. అందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌లోని, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. దీన్ని సహించని పాక్ సైన్యం మనపై ఎదురుదాడికి పాల్పడి భారత బలగాల చేతిలో చావుదెబ్బ తిన్నది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతోంది



## హెచ్‌సీయూకు రూ. 5 కోట్ల గ్రాంట్.. డిజిటల్ ట్విన్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు హెచ్ఏఎల్ చేయూత




కొండాపూర్, మే 24 : డిజిటల్ ట్విన్ టెక్నాలజీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ( సీవోఈ) ఏర్పాటు కోసం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ రూ.5 కోట్ల గ్రాంట్‌ను మంజూరు చేసింది. హెచ్ఏఎల్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా అందజేస్తున్న నిధులతో వర్సిటీలో పరిశోధన, ఆవిష్కరణ సామర్థ్యాలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బీజే రావు అన్నారు. ఈ ప్రతిపాదనకు నాయకత్వం వహిస్తున్న ప్రొఫెసర్లు సామ్రాట్ సబత్, సిబ ఉద్గాట, ఘనశ్యాం కృష్ణల కృషి వల్లే గ్రాంట్ మంజూరైనట్లు తెలిపారు. సీఎస్ఆర్ నిధులను సమగ్ర పరిశోధన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు వినియోగిస్తామన్నారు. అత్యాధునిక డిజిటల్ ట్విన్ ల్యాబ్ ప్రాక్టిక్స్ డెవలప్‌మెంట్ కోసం శిక్షణ లాబ్స్, విద్యార్థులు, పరిశోధకుల నైపుణ్యాలు పెంపొందించే లక్ష్యంతో నిరంతర శిక్షణ, వర్క్ షాపులు నిర్వహించేందుకు ఆడిటోరియం నిర్మించనున్నట్లు తెలిపారు.

## విమానాల్లో విండో షేడ్స్‌ను తెరువొద్దు..

### కమర్షియల్ ఫ్లైట్స్‌కు డీజీసీఏ కీలక సూచన

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కమర్షియల్ ఫ్లైట్స్‌కు కీలక సూచన చేసింది. రక్షణ శాఖ వైమానిక స్థావరాల్లో విమానాలు టేకాఫ్ , ల్యాండింగ్ సమయంలో విండో షేడ్స్ (కిటికీలను కవర్ చేసే వస్త్రాలు ? ను మూసివేయాలని ఆదేశించింది. మరీ ముఖ్యంగా పాక్‌తో సరిహద్దు ఉన్న పశ్చిమ భారత స్థావరాల వద్ద ఈ సూచన తప్పక పాటించాలని పేర్కొంది. విమానం టేకాఫ్ అయిన తర్వాత 10 వేల అడుగుల ఎత్తుకు వెళ్లేవరకు, ల్యాండింగ్ సమయంలో ఈ ఎత్తుకు దిగిన తర్వాత ఈ కొత్త నిబంధన వర్తిస్తుందని పేర్కొంది. ఎమర్జెన్సీ విండోస్ దగ్గర మాత్రం ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉందని తెలిపింది.ఇటీవల భారత్ ? పాకిస్థాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడ్డారు. ఏకంగా 26 మంది పర్యాటకులను కాల్చిచంపారు. ఆ ఉగ్రదాడికి ప్రతిగా భారత బలగాలు ఆపరేషన్ సిందూర్ పేరుతో సర్జికల్ స్ట్రైక్స్ చేసి గట్టి బదులిచ్చాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటంతో భారత్ తిప్పికొట్టింది. దాంతో దడిసిన పాకిస్థాన్ రాజీకి వచ్చింది. ఫలితంగా రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. దాంతో ఘర్షణ వాతావరణం సద్దుమణిగింది.అయితే రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డీజీసీఏ తాజా సూచనలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. అదేవిధంగా సైనిక స్థావరాల వద్ద ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై ఉన్న నిషేధం గురించి కూడా ప్రయాణికులను అప్రమత్తం చేయాలని డీజీసీఏ సూచించింది. వాటిని ఉల్లంఘిస్తే ఎదుర్కోవాల్సిన చర్యల గురించి వెల్లడించాలని విమానయాన సంస్థల నిర్వాహకులకు స్పష్టంచేసింది. ఆపరేషనల్ సేఫ్టీతోపాటు ప్రయాణికులు తమకు తెలియకుండానే రక్షణపరమైన సమాచారాన్ని షేర్ చేయకుండా నిరోధించేందుకే ఈ చర్యలని తన ప్రకటనలో పేర్కొంది.లేహ్, శ్రీనగర్, జమ్ము, పఠాన్‌కోట్, ఆదంపుర్, చండీగఢ్, బఠిండా, జైసల్మేర్, నాల్, జోధ్‌పూర్, హిండన్, ఆగ్రా, కాన్పూర్, బరేలీ, మహారాజ్‌పుర్, గోరఖ్‌పూర్, భుజ్, లొహెగావ్, డాబోలిమ్ (గోవా), వైజాగ్‌లోని విమానాశ్రయాలు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించాల్సి ఉంది.



## యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు

యాదగిరిగుట్టకు భక్తులు పోటెత్తారు. శనివారం యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సమ్మర్ హాలీడేస్ మరికొన్ని రోజుల్లో ముగుస్తుండటంతో ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దీంతో లక్ష్మీనరసింహ స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. దీంతో స్వామివారి ధర్మదర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. ఇక, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2 గంటల సమయం పడుతోందని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.



## ఎంబిబిఎస్ విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

ముంబయి: ఎంబిబిఎస్ విద్యార్థినిపై ముగ్గురు సహచర విద్యార్థులు అత్యాచారం చేసిన సంఘటన మహారాష్ట్రంలోని సంగ్లి జిల్లాలో జరిగింది. పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?. యువతి ఎంబిబిఎస్ థర్డ్ ఇయర్ చదువుతోంది. ముగ్గురు స్నేహితులు కలిసి ఆమెను సినిమాకు తీసుకెళ్తామని చెప్పి రాత్రి పది గంటల సమయంలో ఆమెకు మాయమాటలు చెప్పి తన రూమ్‌కు తీసుకెళ్లారు.మత్తు మందు కలిపిన కూల్ డ్రింక్‌ను ఆమెకు ఇచ్చారు. ఆమె స్పృహ కోల్పోయిన తరువాత ఎంబిబిఎస్ విద్యార్థినిపై ముగ్గురు అత్యాచారం చేశారు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తామని బెదిరించారు. బాధితురాలు ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. మూడో విద్యార్థి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ముగ్గురు నిందితులు పూణే, సోలాపూర్, సంగ్లికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు.



# చట్టంతోనే సోషల్ మీడియా కట్టడి




తర దేశాలతో పోల్చితే మనదేశంలో సోషల్ మీడియా చట్టాలు బలహీనంగా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం దీనికి ప్రధాన కారణం. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు సోషల్ మీడియా ఒక ఆయుధంగా మారింది. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, సమాచార చేరవేతకు, ప్రభుత్వమూ ప్రజల మధ్య సంధానానికీ ఎంతో ఉపయోగపడగలిగే సోషల్ మీడియాను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటలను మార్ఫ్ చేస్తూ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా కల్పించడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్‌ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక అనేకమంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజురోజుకీ చోటు చేసుకొంటున్న మార్పులను ప్రజల కంటే ముందు మోసగాళ్ళూ, సంఘ విద్రోహులూ అందిపుచ్చుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుతున్న సంస్థలను, వ్యక్తులను నియంత్రిం చేందుకు ప్రభుత్వ కఠిన వ్యవహార శైలి మాత్రమే సరిపోదు. పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాలి. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏమార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారాన్ని చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం అక్కడ ఉంది. ఇదే చట్టాన్ని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలను, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు. యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగిలించినా, దుర్వినియోగం చేసినా భారీ మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతంకాని సమాచారాలను ప్రచారం చేయకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా 'డిజిటల్ సర్వీస్ ఆక్ట్'ను రూపొందించారు. అదే విధంగా అభ్యంతరకరమైన మాటలు, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించడానికి వీలుగా 'ఈయు హేట్ స్పీచ్ కోడ్'ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా 'నెట్‌వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్ట్'ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి 'ఆన్‌లైన్ సేఫ్టీ ఆక్ట్' అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా చైనా, సింగపూర్‌లలో కూడా సోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలన్నీ పైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. న దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి 2021లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ఆన్‌లైన్‌లో అసాంఘీక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కాని సమాచారాలను నియంత్రించాల్సి ఉంది. అయితే ఇందుకు అవసరమైన నిపుణులను, ఇతర సిబ్బందిని ప్రభుత్వాలు తగినంతగా నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్ల సంపాదన, అధికారమే పరమావధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమ గురించి తాము ఎంత గొప్పగా ప్రచారం చేసుకున్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా ఉంటున్నాయి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి. ఈ మేరకు మేధావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగినవారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి.

# జ్వరం వచ్చినప్పుడు మటన్ తింటున్నారా..?



జ్వరం వచ్చినప్పుడు ఏం తినాలి, ఏం తినకూడదు అన్నది చాలామందికి సందేహం. మటన్ లాంటి మాంసాహారం తినడం వల్ల లాభాలు, నష్టాలు ఏంటో చాలామందికి తెలియదు. సాధారణంగా జ్వరం వచ్చినప్పుడు తేలికగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవడం మంచిది. మటన్ లాంటి మాంసాహారం జీర్ణం కావడానికి కాస్త ఎక్కువ సమయం పడుతుంది. అంతేకాకుండా, జ్వరం వల్ల శరీరం బలహీనంగా ఉన్నప్పుడు మాంసం జీర్ణం కావడం కష్టమవుతుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీయవచ్చు.కానీ, ఈ విషయంలో ఒక నిర్దిష్ట నియమం లేదు. కొంతమంది వైద్య నిపుణులు జ్వరం తీవ్రత, వ్యక్తి ఆరోగ్య పరిస్థితులు బట్టి మాంసాహారం తీసుకోవడం గురించి వేర్వేరు సలహాలు ఇస్తారు. ప్రయోజనాలు: మటన్‌లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. జ్వరం వల్ల శరీరం బలహీనపడినప్పుడు, ఈ ప్రోటీన్లు శరీరాన్ని తిరిగి బలోపేతం చేయడానికి సహాయపడతాయి.మటన్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. జ్వరం వల్ల రక్తహీనత వచ్చే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో ఐరన్ శరీరానికి చాలా అవసరం.మటన్‌లో విటమిన్ బి12, జింక్ వంటి ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. ఇవి శరీర రోగ నిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. "చికెన్: కోడి మాంసాన్ని షాపు నుంచి తెచ్చాక కడగకూడదా? వాష్ చేస్తే ప్రమాదమా? మరి ఎలా వండాలి?" నష్టాలు: జ్వరం వచ్చినప్పుడు జీర్ణ వ్యవస్థ బలహీనంగా ఉంటుంది. మటన్ లాంటి భారీ ఆహారాన్ని జీర్ణించుకోవడం కష్టం కావచ్చు. ఇది జీర్ణ సమస్యలకు దారి తీయవచ్చు.కొంతమందికి మటన్ తినడం వల్ల జ్వరం మరింత పెరగవచ్చు. ఎందుకంటే మటన్ శరీర ఉష్ణోగ్రతను పెంచే గుణం కలిగి ఉంటుంది.మటన్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. జ్వరం వచ్చినప్పుడు కొవ్వు శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం మంచిది కాదు. ముగింపు: జ్వరం వచ్చినప్పుడు మటన్ తినాలా వద్దా అనే నిర్ణయం వ్యక్తి ఆరోగ్య పరిస్థితులు, జ్వరం తీవ్రత, వైద్యుని సలహా ఆధారంగా తీసుకోవాలి. సాధారణంగా తేలికపాటి ఆహారాలను తీసుకోవడం మంచిది. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నప్పుడు వైద్యుని సలహా తీసుకోవడం చాలా ముఖ్యం.

# వైన్ తాగితే అందం పెరుగుతుందా? దీనిలో నిజమెంత?

వైన్ అనేది పులియబెట్టిన ద్రాక్ష నుండి తయారు చేయబడిన మద్య పానీయం. దీని తయారీ ప్రక్రియ చాలా సున్నితమైనది . వైన్ తాగితే అందం పెరుగుతుందనేది ఒక సాధారణ నమ్మకం. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. వైన్‌లోని కొన్ని పదార్థాలు చర్మానికి మేలు చేయవచ్చు అనేది నిజమే. ఉదాహరణకు, రెడ్ వైన్‌లో ఉండే రెస్వెరాట్రాల్ అనే యాంటీ ఆక్సిడెంట్ చర్మాన్ని వృద్ధాప్యం నుండి కాపాడుతుంది. రెడ్ వైన్, ఆరోగ్యానికి, అందానికి కొన్ని ప్రయోజనాలను అందిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. వైన్ తాగడం వల్ల అందం పెరుగుతుందని చెప్పడం కంటే, వైన్‌లోని కొన్ని పదార్థాలు చర్మానికి మేలు చేస్తాయి అని చెప్పడం సరైనది. "మందబాబులకు గట్టి షాకిచ్చిన తెలంగాణ ప్రభుత్వం" 1. చర్మం ఆరోగ్యం వైన్‌లో యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి, దాని మెరుపును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది కోలాజన్ ఉత్పత్తిని పెంచడంతో చర్మం గట్టి మరియు సజీవంగా కనిపిస్తుంది. రెగ్యులర్‌గా తక్కువ మోతాదులో వైన్ తీసుకోవడం వల్ల వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపించవచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. 2. రక్త ప్రసరణలో మెరుగుదల వైన్ తాగడం వల్ల రక్త ప్రసరణ సజావుగా ఉండి, చర్మానికి సరిపడిన ఆక్సిజన్ అందేలా చేస్తుంది. ఇది సహజంగా చర్మం మెరిసేలా చేస్తుంది. రెడ్ వైన్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్‌లను నిరోధించడంలో సహాయపడతాయి. 3. గుండె



ఆరోగ్యం రెడ్ వైన్‌లోని పాలీఫెనాల్స్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తనాళాలను విస్తరింపజేసి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. దీన్ని తక్కువ మోతాదులో తాగడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడితే, చర్మానికి కూడా మేలు జరుగుతుంది. ఇది హార్మోన్ల సమతుల్యతను కూడా ప్రభావితం చేయవచ్చు.


# ఫ్రొజెన్ ఫుడ్స్ అధికంగా తింటున్నారా? క్యాన్సర్, గుండె పోటు సమస్యలను కొని తెచ్చుకున్నట్లే?

ఫ్రొజెన్ ఫుడ్స్ (ఈతీనీళివని ఈనీనీటబ) అనేవి నేటి శ్రామిక జీవితంలో సౌలభ్యంగా తినదగిన ఆహారంగా మారాయి. ఇవి తక్కువ సమయం తీసుకొని సులభంగా తయారవుతాయి. కాబట్టి అందరి జీవితాలలో సాధారణంగా మారాయి. అయితే, ఫ్రొజెన్ ఫుడ్స్ ఎక్కువగా తినడం అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. ప్రాసెస్ చేయబడిన విధానం, రసాయనాలు, సింథటిక్ పదార్థాల వల్ల వీటి ప్రభావం శరీరానికి దీర్ఘకాలికంగా హానికరంగా ఉంటుంది. 1. అధిక సోడియం ఫ్రొజెన్ ఫుడ్స్‌ను నిల్వ చేసేందుకు అధిక ఉప్పు (సోడియం)ను ఉపయోగిస్తారు. ఈ అధిక సోడియం కారణంగా రక్తపోటు (బీపీ) పెరగడం, గుండె సంబంధిత సమస్యలు రావడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీర్ఘకాలికంగా వీటిని తరచూ తినడం గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. " వాము ఇచ్చే అద్భుత ప్రయోజనాలు తెలిస్తే వామ్మో అనాల్సిందే!" 2. జీర్ణ సంబంధిత సమస్యలు ఫ్రొజెన్ ఫుడ్స్‌లో రసాయన పదార్థాలు, ప్రిజర్వేటివ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థ మీద ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. ఫైబర్ లేకపోవడం వల్ల అజీర్ణం, జీర్ణాశయ సమస్యలు కలుగుతాయి. 3. కొలెస్ట్రాల్ పెరుగుదల ఫ్రొజెన్ ఫుడ్స్‌లో అధిక కొవ్వు , ప్రాసెస్ చేసిన నూనెలు ఉపయోగిస్తారు. ఇవి మంచికొలెస్ట్రాల్ (ఊఆఒ) తగ్గించి, చెడు కొలెస్ట్రాల్‌స్థాయిని పెంచుతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. 4. బరువు పెరగడం ఫ్రొజెన్ ఫుడ్స్‌లో అధిక క్యాలరీలు, చక్కెర, ప్రాసెస్ చేసిన కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. ఇవి క్రమంగా బరువు పెరగడానికి దారితీస్తాయి. ఫాస్ట్ ఫుడ్స్ తరహాలో ఉన్న ఈ ఆహారం తరచూ తింటే ఒబేసిటీ రిస్క్ ఎక్కువగా ఉంటుంది. "సీతాఫలాలు వీళ్ళు అసలే తినొద్దు.. డేంజర్!" 5. డయాబెటిస్ ప్రమాదం ఫ్రొజెన్ ఫుడ్స్‌లో అధికంగా చక్కెరను ఉపయోగిస్తారు. ఇవి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిని పెంచడం ద్వారా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. ఫ్రొజెన్ ఫుడ్స్ తయారీ ప్రక్రియలో పోషకాలు దెబ్బతింటాయి. విటమిన్లు, ఖనిజాలు వంటి పౌష్టిక పదార్థాలు తగ్గిపోతాయి. దీని వల్ల శరీరం అవసరమైన పౌష్టికతను పొందలేకపోవడం అనారోగ్యానికి దారితీస్తుంది. 7. క్యాన్సర్ ముప్పు ఫ్రొజెన్ ఫుడ్స్‌లో ఉపయోగించే కొన్ని ప్రిజర్వేటివ్స్ (జీవపు కలపులు, సోడియం నైట్రేట్ వంటి రసాయనాలు) దీర్ఘకాలంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన మాంసం కలిగిన ఫుడ్స్ విషయంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. 8. హార్మోన్ల అసమతుల్యత ఫ్రొజెన్ ఫుడ్స్‌లో ఉపయోగించే కొన్నిరకాల రసాయనాలు, ఆర్టిఫిషియల్ ఫ్లేవర్స్ హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయి. ఇది ముఖ్యంగా పెరుగుతున్న పిల్లల శరీరాభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. "అర్ధరాత్రి వరకు మేల్కొంటున్నారా? నిద్ర తగ్గితే ఎంత డేంజరో తెలుసా?" ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు గృహంలో తయారుచేసిన తాజా ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. తక్కువ ప్రాసెస్ చేసిన ఆహారం ఎంపిక చేసుకోవాలి. ఫ్రొజెన్ ఫుడ్స్ కొనుగోలు చేసేముందు వాటి పోషక సమాచారం చదవడం అలవాటు చేసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తేలికపాటి ధాన్యాలు వంటి ఆరోగ్యకర ఆహారాన్ని మీ ఆహారంలో చేర్చుకోవాలి. ఫ్రొజెన్ ఫుడ్స్ అందుబాటులో సులభమైనవి అయినప్పటికీ, ఎక్కువగా తినడం ఆరోగ్యంపై దుష్ప్రభావాలు చూపిస్తుంది. దీన్ని పరిమితంగా తీసుకోవడం, పౌష్టికమైన ఆహారం కోసం కృషి చేయడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.




# ఉదయాన్నే గోండు కటిరా నీటిని తాగితే మీలో ఆ శక్తికి తిరుగుండదు!!

గోండు కటిరా ఒక సహజమైన పదార్థం, ఇది చెట్ల నుండి వచ్చే ఔషధ రసాయనంగా ప్రసిద్ధి చెందింది. ఇది ముఖ్యంగా వేడి వాతావరణంలో శరీరానికి ఉపశమనం కలిగించడంలో, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. గోండు కటిరా నీటిని ప్రతిరోజూ తాగడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. శరీరాన్ని చల్లబరచడం, డిటాక్స్ చేయడం, జీర్ణశక్తి పెంచడం వంటి ప్రయోజనాలతో ఇది ఒక సహజమైన ఆరోగ్యవర్ధక పానీయంగా నిలుస్తుంది. 1. శరీర ఉష్ణోగ్రతను నియంత్రణ గోండు కటిరా శరీరాన్ని చల్లబరచే గుణాలను కలిగి ఉంటుంది. వేసవికాలంలో దీన్ని తాగడం ద్వారా ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, గాలి వేడి నుంచి రక్షణ పొందవచ్చు. ఇది శరీరంలోని వేడి తగ్గించడానికి సహాయపడుతుంది.గోండు కటిరాలో శక్తినిచ్చే సమ్మేళనాలు ఉన్నాయి. ఇది శరీరాన్ని రీహైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వ్యాయామం తర్వాత లేదా వేడి వాతావరణంలో శక్తిని తిరిగి పొందడానికి ఇది సహకరిస్తుంది. "శరీరంలో యూరిక్ యాసిడ్ పెంచే కూరగాయలు.. ఎక్కువ తిన్నారో..?" 2. జీర్ణశక్తి మెరుగుదల గోండు కటిరా నీటిని తాగడం జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇది అజీర్ణం, గ్యాస్, మరియు చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ప్రొబయోటిక్ లక్షణాలతో కూడి ఉండడం వల్ల జీర్ణం సాఫీగా జరిగేలా చేస్తుంది. గోండు కటిరాలో ఉన్న ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. కడుపు సమస్యలతో బాధపడుతున్న వారు దీన్ని సహజమైన చిట్కాగా ఉపయోగించవచ్చు. 3. మధుమేహ నియంత్రణ గోండు కటిరాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు పరిమిత మోతాదులో దీనిని తీసుకోవడం వల్ల ప్రయోజనాలు పొందగలరు. గోండు కటిరా సహజ ఔషధ గుణాల వల్ల ఒత్తిడిని తగ్గించి, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది ప్రశాంతమైన నిద్రకు సహాయపడుతుంది. 4 . ఎముకల ఆరోగ్యం గోండు కటిరాలో కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇది ఎముకల దృఢత్వాన్ని మెరుగుపరచడంలో, ఎముక సంబంధిత వ్యాధులను నివారించడంలో ఉపయోగపడుతుంది. "బిర్యానీ అధికంగా తింటున్నారా? అయితే కొలెస్ట్రాల్ కొండలా పెరిగిపోవడం ఖాయం..!!" 5 . చర్మ ఆరోగ్యం గోండు కటిరా నీటిని తాగడం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడుతుంది.. ఇది చర్మం మృదువుగా ,సురక్షితంగా ఉండేందుకు దోహదపడుతుంది. గోండు కటిరా నీటిని తాగడం ద్వారా శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపించడం సులభం. ఇది సహజమైన డిటాక్సిఫైయింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. 6. బరువు తగ్గడం గోండు కటిరాలో కొవ్వు కంటెంట్ తక్కువగా ఉంటుంది, ఇది బరువు తగ్గడం కోసం ప్రయత్నించే వారికి అనువైనది. ఇది ఆకలి నియంత్రణలో కూడా సహాయపడుతుంది. ఎలా ఉపయోగించాలి? ఒక గ్లాసు నీటిలో కొన్ని గోండు కటిరా ముక్కలను రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే మిక్స్ చేసి దానిలో నిమ్మరసం, తేనె కలిపి తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి.




# నయన్ అప్పుడే మరో అవకాశం..?

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార ఈమధ్య కాస్త ఫాం కోల్పోయినట్టు అనిపించినా మళ్లీ తిరిగి వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. తమిళ్ లోనే కాదు తెలుగులో కూడా నయన్ తిరిగి అవకాశాలు అందుకుంటుంది. మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబినేషన్ సినిమాలో నయనతార హీరోయిన్ గా లాక్ అయ్యింది. ఆ సినిమా ఓకే అవ్వడమే ఆలస్యం నయనతారకి తెలుగులో మళ్లీ వరుస ఛాన్స్ లు వస్తున్నట్టు తెలుస్తుంది. మెగా 157 ఆఫర్ అందుకున్న అమ్మడు ఆ సినిమా లో ఆన్ బోర్డు అని అనౌన్స్ చేయడమే ఆలస్యం మరో ఆఫర్ కూడా అమ్మడికి వచ్చినట్టు తెలుస్తుంది. ఒక క్రేజీ స్టార్ హీరో సినిమాలో నయనతార ని హీరోయిన్ గా తీసుకోవాలని అనుకుంటున్నట్టు తెలుస్తుంది. నయనతార కూడా ఆ మేకర్స్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తుంది. ఐతే ఆ ప్రాజెక్ట్ ఏంటి దాని వివరాలు మాత్రం బయటకు రాలేదు. తమిళ్ లో స్టార్ గా కొనసాగుతున్న టైం లో కూడా తెలుగు ఆఫర్లను కాదనకుండా చేస్తూ వచ్చింది నయనతార. మన స్టార్స్ అయిన ప్రభాస్, ఎన్ టీ ఆర్ లతో కలిసి పనిచేసిన నయనతార సీనియర్ స్టార్స్ చిరంజీవి బాలకృష్ణ వెంకటేష్ నాగార్జునలతో కలిసి నటించింది. ఐతే కొన్నాళ్లుగా తెలుగు సినిమాలకు దూరంగా ఉన్న ఈ అమ్మడు మళ్లీ చిరు సినిమాతో రీ ఎంట్రీ ఇస్తుంది. ఐతే చిరు సినిమా ఇలా సైన్ చేసిందో లేదో మరో అవకాశం కూడా అమ్మడి తలుపు తట్టిందని తెలుస్తుంది. డేంజర్‌లో స్టార్ హీరో!



నయనతార మెగా సినిమాతో పాటు చేయనున్న ఆ నెక్స్ట్ సినిమా ఏది ఆ ఛాన్స్ ఎవరు అందుకుంటున్నారు అన్నది తెలియాలి ఉంది. ఐతే ఓ పక్క కోలీవుడ్ లో కూడా తన ఫాం ఏమాత్రం తగ్గకుండా కొనసాగిస్తుంది నయనతార. లేడీ సూపర్ స్టార్ ట్యాగ్ లైన్ కి న్యాయం




# కవర్ పేజ్‌పై శ్రీలీల కవ్వింపులు

తెలుగు సినిమా ఇండస్ట్రీలో 'పెళ్లి సందడి' సినిమాతో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ శ్రీలీల. తెలుగు మూలాలు ఉన్న తెలుగు అమ్మాయి కావడంతో శ్రీలీలకు టాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు రాకపోవచ్చు అని అంతా అనుకున్నారు. కానీ శ్రీలీల తెలుగు అమ్మాయి అయినప్పటికీ పుట్టి పెరిగింది ఎక్కువ శాతం బయట రాష్ట్రాల్లో కనుక లక్కీగా ఆమెకు తెలుగు అమ్మాయి అనే ముద్ర పడలేదు. దాంతో టాలీవుడ్‌లో టాప్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కుతున్నాయి. గత ఏడాది ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా నిరాశ పరచినా శ్రీలీలకు క్రేజ్ పెరిగింది. ధమాకా విజయంతో శ్రీలీల చాలా సినిమా ఆఫర్లు సొంతం చేసుకుంది. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో ఏకంగా అర డజను సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఇప్పటికి ఇప్పుడు కూడా శ్రీలీల చేతిలో ఏకంగా మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. ఇటీవల కోలీవుడ్ నుంచి కూడా ఆఫర్‌ను సొంతం చేసుకుంది. సినిమాలతో చాలా బిజీగా ఉండే శ్రీలీల మోడలింగ్ పై ఆసక్తితో ఫోటో షూట్స్‌తో సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్‌కి ఫుల్ కిక్ ఇస్తూ ఉంటుంది. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ ఎల్లి కవర్ పేజ్ పై ఎక్కింది. ఎల్లి మే 2025 ఎడిషన్ కవర్ పేజీ పై శ్రీలీల చాలా అందంగా కనిపిస్తుంది. కవర్ కి అందం తెచ్చిందని, ఎంతో మంది హీరోయిన్స్ కవర్ ఫోజ్‌లు ఇచ్చినా శ్రీలీల ఫోటోలు చాలా స్పెషల్ అన్నట్లుగా టాక్ వినిపిస్తుంది.ఎల్లో డ్రెస్‌లో కవ్వించే విధంగా చూస్తూ సింపుల్ అండ్ స్వీట్ మేకోవర్‌తో భలే ఉంది అంటూ శ్రీలీల కవర్ స్టిల్‌ను ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. అందమైన శ్రీలీల ఈ కవర్ ఫోటోలో మరింత అందంగా కనిపిస్తోంది అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. డాక్టర్ చదివిన శ్రీలీల తల్లి బెంగళూరులో గైనకాలజిస్ట్ అనే విషయం తెల్సిందే. తల్లి ఆదర్శంగా శ్రీలీల డాక్టర్ కావాలని అనుకుంది. కానీ




అనూహ్యంగా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకున్నప్పటికీ తన వైద్య విద్యను మధ్యలో వదిలి వేయకుండా పూర్తి చేసింది. హీరోయిన్‌గా బిజీగా ఉన్న సమయంలోనే శ్రీలీల ఎంబీబీఎస్ పరీక్షలు పూర్తి చేసింది. పుష్ప 2 సినిమాలో శ్రీలీల చేసిన ఐటెం సాంగ్ పాన్ ఇండియా రేంజ్‌లో సూపర్ హిట్ అయింది. కిస్సిక్ అంటూ సాగే శ్రీలీల ఐటెం






# త్రిష ఫ్యాన్స్‌కి విందు భోజనం..!

సీనియర్ హీరోయిన్ త్రిష ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా పాతిక ఏళ్లు అవుతోంది. ఒక హీరోయిన్ పదేళ్లు స్టార్ హీరోయిన్‌గా కొనసాగడమే గొప్ప విషయం. అలాంటిది త్రిష ఏకంగా రెండు దశాబ్దాల పాటు స్టార్ హీరోయిన్‌గా సినిమాలు చేస్తూనే వచ్చింది, ఇంకా చేస్తూనే ఉంది. ప్రస్తుతం త్రిష చేతిలో ఉన్న ప్రాజెక్ట్‌లు చాలా పెద్దవి. ఆమె హీరోయిన్‌గా ముందు ముందు చాలా సినిమాలు చేసేందుకు రెడీ అవుతోంది. తమిళనాట మాత్రమే కాకుండా టాలీవుడ్‌లోనూ వరుస సినిమా ఆఫర్లను సొంతం చేసుకుంటున్న త్రిష త్వరలో కమల్ హాసన్ తో కలిసి నటించిన థగ్ లైఫ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతుంది. చరణ్ లుక్స్ వైరల్! తాజాగా థగ్ లైఫ్ సినిమా ట్రైలర్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలోని త్రిష పాత్రను చూసి ఫ్యాన్స్ కూడా సర్‌ప్రైజ్ అయ్యారు. సాధారణంగా ఇద్దరు పెద్ద హీరోలు ఉన్న సమయంలో హీరోయిన్ పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత ఉండదు అంటారు. కానీ థగ్ లైఫ్ లో త్రిష పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, ఆమె పాత్ర చుట్టూ కథ తిరుగుతుందని ట్రైలర్‌తోనే చెప్పకనే చెప్పారు. అంచనాలు పెంచడం మాత్రమే కాకుండా త్రిష ఫ్యాన్స్ లో నమ్మకం కలిగించారు. ఇటీవల త్రిష చేసిన లియో, గోట్, ఐడెంటిటీ, విదాముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాల్లోని పాత్రల విషయంలో ఒకింత విమర్శలు ఎదురు అయ్యాయి. కనుక థగ్ లైఫ్ సినిమాలోని ఆమె పాత్ర విషయంలో మొదటి నుంచి అనుమానాలు ఉన్నాయి. అందాల షో అన్ని అనుమానాలను పటాపంచలు చేస్తూ త్రిష థగ్ లైఫ్ లో స్ట్రాంగ్ రోల్‌లో కనిపించబోతుంది. 96 సినిమా తర్వాత త్రిష సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి వరుస సినిమాలు చేస్తుంది. ఆ క్రమంలో కొన్ని లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేసింది. ఎక్కువ శాతం సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. అయినా కూడా త్రిష స్టార్‌డం ఏమాత్రం తగ్గలేదు. అంతే కాకుండా ఆమె సినిమా సినిమాకు పారితోషికం పెంచుతూనే వచ్చింది. అన్ని విధాలుగా త్రిష కెరీర్ మంచి జోరు మీద ఉంది. ఇలాంటి సమయంలో మణిరత్నం వంటి పెద్ద దర్శకుడి సినిమాలో ముఖ్య పాత్రలో, అది కూడా నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో నటించడం ద్వారా త్రిష కెరీర్ మరో పదేళ్లు కొనసాగే అవకాశాలు ఉన్నాయి. ౦శ్రీబనీ ఖీవజీట – అప్పుడు రాజమౌళి.. ఇప్పుడు వంగా! త్రిష అందంతో పాటు, అభినయం తో అలరించగల సత్తా ఉన్న నటి అనడంలో సందేహం లేదు. అలాంటి నటికి థగ్ లైఫ్ లో దక్కిన పాత్రతో అభిమానులకు విందు భోజనం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం



# కిర్లంపూడి లో క్రైస్తవుల సహాయ మాత దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్



కిర్లంపూడి(విజయ సారథి):కాకినాడ జిల్లా కిర్లంపూడిఅంబేద్కర్ నగర్ లో నూతనంగా నిర్మించిన క్రైస్తవుల సహాయ మాత దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రైస్తవ సహాయ మాత దేవాలయం నిర్మించడం, క్రైస్తవులందరూ కూర్చుని ప్రార్థించుకోవడానికి ఎంతో అనువుగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, కిర్లంపూడి గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, టిడిపి యువ నాయకులు కాళ్ళ వెంకటేష్, సరిసే శివ, యల్లపు చిన్న అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దండి..జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల(విజయ సారథి):జిల్లాలో మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి జరపాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో మలవిసర్జన రహిత గ్రామాలు, పారిశుద్ధ్యం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, డిపిఓ శివారెడ్డి, డిపిఆర్సి కోఆర్డినేటర్ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఓడిఎఫ్ ప్లస్ కింద చేపట్టి పెండింగ్లో ఉన్న 62 గ్రామాలను మల్ల విసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై సర్వే చేయించి వాటి వినియోగానికి చర్యలు తీసుకునేలా ఈఓఆర్డిలు, ఎంపిడిఓలకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రతి కుటుంబం నిర్మించుకున్న మరుగుదొడ్డిని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ట్యాంకుల పరిశుభ్రత, క్లోరినేట్ చేసిన తాగునీటి సరఫరా, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై సమీక్షించి ఎప్పటికప్పుడు పిఆర్ వన్ యాప్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించడంతోపాటు గ్రామాల్లో ఉన్న చెత్తకుప్పలను పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత ఇంకుడు గుంతలు, ప్రభుత్వ/ప్రైవేటు సంస్థల ఆవరణలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలతో పాటు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల వివరాలు సేకరించడంతో పాటు వాటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నెల మూడో శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అన్ని వ్యాధుల వ్యాప్తికి పరిసరాల అపరిశుభ్రత కారణమని వీటి నివారణకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ముమ్మర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...

## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.



కర్నూలు(విజయ సారథి):ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారులు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు

# జిల్లాలో గిరిజనులకు దర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్

**- 2025 పక్కాగా అమలవ్వాలి**
**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేయాలి.**
**- జూన్ 15 నుంచి 30 వరకు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలి.:జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



నంద్యాల(విజయ సారథి):గిరిజన ప్రాంతాలలో గిరిజనుల అభ్యున్నతికి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ - 2025 పథకాన్ని పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశిస్తూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే ఈ కార్యక్రమం పై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృత ప్రచార అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ పథకం ద్వారా గిరిజన ప్రాంత సముదాయాల్లో సురక్షిత గృహనిర్మాణం, శుభ్రమైన తాగునీరు, మెరుగైన పారిశుద్ధ్యం, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, పోషకాహారానికి మెరుగైన ప్రాప్యత, విద్యుత్ సరఫరా, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగ ప్రచారం, రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ వంటి రంగాలపై విస్తృత పరిషత్ విస్తృత ప్రచారం కల్పిస్తూ సంబంధిత అంశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే సందర్భంలో జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్ మరియు జన్ ధన్ అకౌంట్లను తప్పనిసరిగా ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఎంపీడీవోలను, ఎమ్మార్వో తదితరులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా గిరిజన ప్రాంతాల్లో సామాజిక-ఆర్థిక అభివృద్ధికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈ నెల 26 వ తేది నుండి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటవరకు పిజి ఆర్ ఎస్.

**ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్, రెవెన్యూ డివిజన్, మండల కేంద్రంలో జరుగుచున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ఇక నుండి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు నిర్వహణ: జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతి(విజయ సారథి):ప్రతి సోమవారం జిల్లా కేంద్రం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు మరియు రెవిన్యూ డివిజన్ , మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ నెల 26 వ తేదీ నుండి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటవరకు ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా లో ఎండ ప్రభావం తగ్గివున్నందున ప్రజల సౌకర్యార్థం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు జిల్లా కలెక్టరేట్ తో పాటుగా డివిజన్,మండలాల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిస్కార వేదిక లో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని ప్రజలు ఈ మార్పును గమనించి సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు అందరు కలెక్టరేట్ నందు నిర్వహించే పీజీ ఆర్ ఎస్ కార్యక్రమానికి, అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్ కు సంబంధిత అన్ని శాఖల అధికారులు ఈ నెల మే 26 వ తేది నుండి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# జగన్ కు రానున్న 16 సంవత్సరాలు జైలు, చిప్పకూడే గతి:సోమిశెట్టి వెంకటేశ్వర్లు



కర్నూలు(విజయ సారథి):తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని ప్రజాధనాన్ని దోచేసిన ఆర్థిక నేరగాడు గతంలో 16 నెలలు జైలు జీవితం గడిపి, బెయిల్పై బయటకు వచ్చిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా తాను ఇసుక, లికర్, మాఫియాలతో కోట్లాది రూపాయలు దోచేసినందులకు ఇక రానున్న 16సంవత్సరాల కాలంలో జగన్మోహన్రెడ్డి తిరిగి జైలుకు పరిమితమై, చిప్పకూడు తినడం ఖాయమనీ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ రోజు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ ఇప్పటికే 44 వేల కోట్ల ప్రజాధనాన్ని దోచేసిన నేరంలో ఈ.డి. అటాచ్ చేయగా జైలుకు వెల్లి వచ్చిన జగన్మోహన్రెడ్డి చెప్పిన కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మి ఓటువేసి గెలిపించగా జగన్ అన్ని వర్గాల ప్రజలను చిత్రహింసలపాలు చేయడమేకాకా వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఇలాంటి దుర్మార్గునికి ఓటు వేశామా! అని ప్రజలు ఆవేదన చెందారు. తర్వాత వారికి 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పి కనీసం ప్రతిపక్ష స్థానం కూడా లేకుండా చేసి 11 సీట్లకే పరిమితం చేసి ప్యాలెస్ గోడల మధ్యకే పరిమితం చేశారంటే అధికార మదంతో జగన్ చేసిన నిర్వాహకం ప్రజలు అర్థం చేసుకొని ఇంటికి సాగనంపి, రాష్ట్రం కోసం పరితపించే శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి పట్టంకట్టారు. ఆర్థికంగా దెబ్బతిన్న ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలడనీ గ్రహించారు కనుకనే చంద్రబాబు గారి నాయకత్వంలో కూటమి పార్టీలకు పట్టం కట్టి తిరుగులేని మెజార్టీనిచ్చి జగన్కు గుణపాఠం చెప్పారనీ అన్నారు.తానే మరలా అధికారంలోకి వస్తాననీ, అధికారులు చెప్పినట్లు వినకుంటే వారు ఎక్కడ ఉన్నా వారి అంతు చూస్తాననీ బెదిరింపు దోరణికి దిగిన జగన్ ఇక కలలో కూడా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కాలేరనీ, ఆర్థిక ఉగ్రవాది జగన్ చేసిన పాపానికి రాబోయే 16 సంవత్సరాల కాలంలో శాశ్వితంగా జైలుకే పరిమితము ఖాయమనీ, నీ కాకమ్మ కబుర్లు నమ్మి ఆంధ్రరాష్ట్ర ప్రజలు నీకు అధికారం కాదుకదా కనీసం ఈ రాష్ట్రంలో ఉండేందుకు అవకాశాన్ని ప్రజలు సహించరన్నారు. నీవు చేసిన ఆర్థిక దోపిడి కారణంగా రాష్ట్రం అప్పుల అంధ్రప్రదేశ్ గా మారిపోయిన తరుణంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఒక్కోక్క సమస్యను అధికమించి ఒక పక్క అబివృద్ధి, మరోపక్క సంక్షేమం రెండింటిని సమదృష్టితో ముందుకు తీసుకెల్తూ, అమరావతి, పోలవరం వంటి నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసేందుకు కృషిచేస్తున్నారు, అలాగే రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొని వచ్చేందుకు, నిరుద్యోగయువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అహర్నిశలు పాటుపడుతున్నారనీ, ఈ రోజు రాష్ట్రాన్ని తిరిగి దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు సర్వశక్తులు ఒడ్డి పనిచేస్తూ, అటు కేంద్రప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ ఒకరోజులో 8 నుండి 10 మంది కేంద్రమంత్రులను కలుసుకొని రాష్ట్రానికి నిధులు రాబట్టేందుకు కృషిచేస్తున్నారనీ, వారికున్న పాలనానుభవంతో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే ప్రయత్నంలో వారు సఫలీకృతులౌతున్నారని అలాంటి నాయకున్ని కాదనీ, రాష్ట్రాన్ని దోచేసిన జగన్ నీకు తిరిగి పట్టం కట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరన్న విషయాన్ని గుర్తుంచుకోవాలనీ తెలియజేశారు.రాష్ట్ర ప్రజలు చంద్రాబాబునాయుడు గారిని బలపర్చి వారికి మరింత అండగా నిలిచేందుకు ఈ మే నెల 27,28,29 తేదీలలో కడపలో జరుగనున్న తెలుగుదేశంపార్టీ మహానాడు కార్యక్రమానికి వేలాదిగా హాజరై చంద్రబాబునాయుడు గారికున్న నాయకత్వ భలాన్ని దేశానికి చాటిచెప్పాలని పిలుపునిస్తున్నానన్నారు.

# ఈనెల 26వ తేదీన తాడిపత్రిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ.

**- తాడిపత్రి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

అనంతపురం(విజయ సారథి):ఈనెల 26వ తేదీన సోమవారం తాడిపత్రిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సాప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. తాడిపత్రి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## చిన్నారిపై అఘాయిత్యం బాధాకరం..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

జమ్మలమడుగు(విజయ సారథి): మైలవరం మండలం ఎ. కంబాలదిన్నె గ్రామంలో చిన్నారిపై జరిగిన అఘాయిత్యం అత్యంత బాధాకరం అని అందుకు కరకులైనవారిని చట్టపరంగా శిక్షించడంతో పాటు.. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ఏరియా ఆసుపత్రి మార్చురీకి వచ్చిన.. చిన్నారి మృత దేహాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించి అక్కడికి వచ్చిన చిన్నారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. చిన్నారి హత్యకు దారితీసిన నేపథ్యం తదితర కారణాలను అడిగి తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బంధువుల వివాహ శుభకార్యానికి వచ్చిన కుటుంబానికి ఇలాంటి సంఘటన ఎదురవ్వడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రొద్దుటూరు మండలం అమృతా నగర్ లో నివాసం ఉంటున్న మృతురాలైన చిన్నారి (3) కుటుంబ సభ్యులు.. తమ బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు మైలవరం మండలం ఏ. కంబాలదిన్నె గ్రామనికి వెళ్లడం, అక్కడ అపరిచిత యువకుని చేతిలో చిన్నారి ప్రాణాలు కోల్పోవడం.. చాలా బాధాకరం అన్నారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ద్వారా చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన వారిపై చట్టపరంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని శిక్షించడం జరుగుతుందన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయబద్ధంగా అండగా ఉంటుందని, చిన్నారి ప్రాణాలు తిరిగి అందివ్వలేక పోయినా.. వారి కుటుంబం ఆ బాధ నుండి కోలుకునే ఉపశమాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. వారికి న్యాయపరంగా అందాల్సిన నష్ట పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలియజేసారు. కాగా.. చిన్నారి మృతదేశాన్ని పోస్టుమార్టం అనంతరం వారి స్వస్థలం అయిన నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం తోడేళ్లపల్లెకు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పీడి శ్రీలక్ష్మి, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులు, సంబందిత రెవెన్యూ అధికారులు హాజరయ్యారు.

## చౌక డిపో దుకాణాల్లో ఈ పాస్ మిషన్ సక్రమంగా నిర్వహించాలి

### చౌక డిపో దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య



కర్నూలు(విజయ సారథి): చౌక డిపో దుకాణాల్లో ఈ పాస్ యంత్రాలను సక్రమంగా నిర్వహించాలని చౌక డిపో దుకాణాల డీలర్లను జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య ఆదేశించారు. శనివారం కర్నూలు రూరల్ మండలంలోని జి. సింగవరం గ్రామం 14 వ చౌక డిపో దుకాణాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. అనంతరం కార్డుదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు .జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు జి.సింగవరం గ్రామంలోని 14 వ చౌక డిపో దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని, షాపులో ఉన్న, బియ్యము, చక్కెర, ఇతర రేషన్ ల స్టాక్ ను పరిశీలించడం జరిగిందన్నారు, అనంతరం ముగ్గురు కార్డుదారుతో మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుచున్నదా? బియ్యం నాణ్యతతో ఉన్నాయా? డీలర్లు అదనంగా ఏమైనా డబ్బు వసూలు చేస్తున్నారా? డీలర్ షాపు ను నిర్దేశిత సమయానికి తెరుస్తున్నారా? అని జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. కార్డుదారులు మాట్లాడుతూ బియ్యం నాణ్యతతో ఉన్నాయని, రేషన్ షాపు నిర్ణీత వేళల్లో తెరుస్తున్నారని జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు. జూన్ ఒకటో తేదీ నుండి రేషన్ షాపుల వద్దనే రేషన్ తీసుకోవాలని, రేషన్ షాపులు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు తప్పనిసరిగా తెరిచి ఉంచాలని, రేషన్ షాప్ డీలర్లను ఆదేశించారు. షాప్ డీలర్ లు అందరూ షాప్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ రూరల్ తహసిల్దార్ రమేష్ బాబు, వీఆర్వో రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులపై మేయర్ ఆకస్మిక తనిఖీ

గుంటూరు మే 24 )గుంటూరు పండ్ల బజారు, పట్నం బజారు, లాలా పేట ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. ఫ్రూట్ మార్కెట్లో ఆశీలు పాడుకున్న కాంట్రాక్టర్, ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. చెత్త కుప్పలు పేరుకుపోకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. రోడ్డు మార్జిన్లు ఆక్రమణకు గురైతే వెంటనే తొలగించాల న్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిష్టి భాష, ఈరంటి వరప్రసాద్,డా.అమృతం, పట్టణ ప్రణాళిక మరియు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: ఇన్చార్జి మంత్రి సవిత

- చిన్నారి హత్యాచార ఘటనపై మంత్రి తీవ్ర ఆగ్రహం
- నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని వెల్లడి
- రోడ్డు ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోవడంపైనా విచారం
- గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేస్తున్నాం : మంత్రి సవిత



కడప(విజయ సారథి): జిల్లాలోని సీకే దిన్నెమండలం గువ్వల చెరువు ఘాట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవితగ్రాబ్భాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే, ఎస్పీ అశోక్ కుమార్ తో మంత్రి సవిత ఫోన్ లో మాట్లాడారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సీకే దిన్నెమండలం గువ్వల చెరువు ఘాట్ వద్ద కారును లారీ ఢీకొట్టిన ప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని మంత్రి సవిత వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గాయపడిన మరో ముగ్గురికి మెరుగైన చికిత్స అందజేస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేగవంతమైన ప్రయాణాలతో ప్రాణాలకు ముప్పు కలుగుతుందని, దీనివల్ల కుటుంబాలు రోడ్డునపడే ప్రమాదముందని తెలిపారు. మలుపుల వద్ద మరింత అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు నియమాలు పాటించాలని తెలిపారు. పోలీసు అధికారులు ప్రమాదాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆ ప్రకనటలో మంత్రి సవిత తెలిపారు. చిన్నారి హత్యాచార ఘటనపై తీవ్ర ఆగ్రహంకడప జిల్లా మైలవరం మండలం ఏ.కంబాల దిన్నెలో మూడేళ్ల చిన్నారి హత్యాచార ఘటనపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అభం శుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై నిందితుడు రహమతుల్లా మృగంలా ప్రవర్తించడం దారుణమన్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అశోక్ కుమార్ కు ఫోన్లో మంత్రి సవిత ఆదేశించారు. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపిన మంత్రి, ప్రభుత్వపరంగా అండగా ఉంటామన్నారు. క్షమించరాని నేరం చేసిన నిందితుడు రహమతుల్లాను చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. భవిష్యత్తులో మరెవరైనా మహిళలు, చిన్నారుల పట్ల అనుచితంగా ప్రవర్తించకుండా ఉండేలా కఠినకంగా వ్యవహరిస్తామన్నారు.

## రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి.:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




కర్నూలు(విజయ సారథి): జిల్లాలో చేపడుతున్న రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రైల్వే అండర్ బ్రిడ్జి/ రైల్వే ఓవర్ బ్రిడ్జి, తదితర రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతి పై కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మూడు రెవెన్యూ డివిజన్లలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పురోగతి గురించి సబ్ కలెక్టర్, ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు.. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి రైల్వే బ్రిడ్జి నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆర్డీవోలు, కలెక్టర్ కార్యాలయం అధికారులు, రైల్వే అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ల్యాండ్ అక్విజిషన్, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు , లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ల అంశంపై వెంటనే చర్యలు తీసుకొని పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ... ఆదోని డివిజన్లో మూడు రోడ్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ పురోగతిలో ఉందని కలెక్టర్ వివరించారు. కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ మాట్లాడుతూ కర్నూలు డివిజన్లో 12 గ్రామాలలో రైల్వే లైన్ డబల్ ట్రాక్, రోడ్డు అండర్ బ్రిడ్జి ల నిర్మాణాల భూసేకరణ పురోగతి గురించి వివరించారు. పత్తికొండ ఆర్ డి ఓ భరత్ నాయక్ మాట్లాడుతూ.. పత్తికొండ డివిజన్లో జరుగుతున్న రెండు ప్రాజెక్టులకు సంబంధించి డబల్ ట్రాక్ కొరకు జరుగుతున్న పనికి ల్యాండ్ ఆక్విజిషన్ పూర్తి అయిందని, మరో ప్రాజక్టు కు సంబంధించి అవార్డు స్టేజ్ వరకు వచ్చిందని వివరించారు. సమావేశంలో డి ఆర్ ఓ వెంకటనారాయణమ్మ , ఆర్ అండ్ బి ఎస్సీ మహేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, ఆదోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ దుర్గారావు, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ పుట్టినరోజు వేడుకలు



కాకినాడ(విజయ సారధి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పుట్టినరోజు సందర్భంగా ప్రత్తిపాడుపంచాయతీ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, కూటమినాయకులు ఆధ్వర్యంలో శనివారంవేడుకలను ముందుగా కేకు కట్ చేసి ఎమ్మెల్యే సత్య ప్రభ కి శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం వారుమాట్లాడుతూ పత్తిపాడుఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత ప్రత్తిపాడు తో పాటు నియోజవర్గానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అలాగే స్వర్గీయ రాజా ఆశయాల మేరకు ఎమ్మెల్యే సత్య ప్రభ ప్రజల కోసంనిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆమెఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సత్యప్రభపుట్టినరోజు సందర్భంగా ప్రత్తిపాడుగ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్యకార్మికులకు పంచాయతీ కార్యదర్శి జ్యోతుల పద్మరాజు మరియు కూటమి సభ్యుల చేతుల మీదుగా నూతన వస్త్రాలనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వెలుగుల నాని, మాజీఎంపీటీసీలుశెట్టిబత్తులవీరబాబు, చిలకమర్తి వీరభద్రం, టిడిపినాయకులురావూరి తాతాజీ,పోలిశెట్టిశ్రీను,రాజేంద్రగ్రావ ంపంచాతీమరియుసచివాలయసిబ్బది ,డ్వాక్రాయానిమేటర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీ.జీ. భరత్



కర్నూలు(విజయ సారథి): ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు మండలం మునగాలపాడు గ్రామం బాల సాయిబాబా స్కూల్ పక్కన ఉన్న ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్, విజయవాడ ఎంపీ మరియు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రౌండ్ విస్తీర్ణం ఎంత ఉంది,లెవెలింగ్ పనులు, ఫెన్సింగ్ పనుల పురోగతి గురించి మంత్రి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు..మంచి ఆర్కిటెక్ట్ తో, అవసరమైన సౌకర్యాలతో, మంచి డిజైన్ లతో స్టేడియంను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఏ సి ఏ ప్రతినిధులకు సూచించారు. విజయవాడ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గ్రౌండ్ ప్రణాళిక ను జూన్ 7 వ తేది నాటికి రూపొందించాలన్నారు...అనంతరం అభివృద్ధి పనులు ప్రారంభించి, త్వరితగతిన గ్రౌండ్ నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ గ్రౌండ్ ను రోవర్ తో సర్వే చేయించి నివేదికను రేపటి లోపు ఇవ్వాలని కలెక్టర్ కర్నూలు మండలం తహశీల్దారు ను ఆదేశించారు. అనంతరం మంత్రి, కలెక్టర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించారు. ట్యాంక్ ఎదురుగా ఉన్న భూమిని ఆక్రమణకు గురి కాకుండా చూసుకోవాలని మంత్రి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఆ భూమిని ఎకో పార్క్ లా అభివృద్ధి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండుమూడి శ్రీనివాస్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కర్నూల్ ఆర్డీవో సందీప్, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్ బాబు, కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com